తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
# తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నదీ విన్నదీ నలుగురితో పంచుకున్నదీ ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలవంతమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..
తెలుగు-వెలుగు
మీకో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

సోమవారం నవంబర్ 03 2025 | సంపుటి :03 | సంచిక :123 | కరీంనగర్ | గున్నాల అనిల్ రెడ్డి | పేజీలు -12 | వెల-6

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,



## చెరువులోకి దిగి..
### రాహుల్ గాంధీ చేపల వేట

దీనికి సంబంధించిన దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ 'ఎక్స్' వేదికగా పోస్ట్ చేసింది.

2లో

## 'సీఎంఎస్-03' ప్రయోగం విజయవంతం..
### నిర్ణీత కక్ష్యలోకి భారీ ఉపగ్రహం



2లో

# పాక్‌లో ఉగ్రస్థావరాలపై బాంబులు..
## భారత్‌లో ఆ కుటుంబానికి నిద్రలేని రాత్రులు: ప్రధాని మోదీ



**ప్రధాని మోదీ మాట్లాడుతూ, 'ఆపరేషన్ సిందూర్' షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేకపోయాయి.**

'ఆపరేషన్ సిందూర్' షాక్ నుంచి పాకిస్థాన్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేకపోయాయని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. ఆ ఆపరేషన్ సమయంలో దాయాది దేశంలో ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే.. ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపిందన్నారు. బిహార్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆరాలో నిర్వహించిన ప్రచార సభలో ప్రతిపక్షాలపై ప్రధాని మోదీ విరుచుకుపడ్డారు. 'జంగల్‌రాజ్'ను బిహార్ ప్రజలు మర్చిపోలేదని, ఆ నేతలు చరిత్రలోనే అత్యంత దారుణమైన ఓటమిని చవిచూడబోతున్నారని చెప్పారు.

'తుపాకీ ఎక్కుపెట్టి సీఎం అభ్యర్థిత్వం'..

"ఆర్జేడీకి అనుకూలంగా సీఎం అభ్యర్థిని ప్రకటించాలని కాంగ్రెస్ అనుకోలేదు.

-పేజి 2లో

- ఆ ఆపరేషన్ సమయంలో పాక్ ఉగ్రస్థావరాలపై బాంబులు పడుతుంటే, ఇక్కడ కాంగ్రెస్ రాజకుటుంబం నిద్రలేని రాత్రులు గడిపారు.
- బిహార్ ప్రజలు 'జంగల్‌రాజ్'ను మర్చిపోలేదని, ప్రతిపక్షాలకు అత్యంత దారుణమైన ఓటమి తప్పదని మోదీ పేర్కొన్నారు.
- సీఎం అభ్యర్థిత్వంపై తుపాకీ: ఆర్జేడీ.. కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి తేజస్వీ యాదవ్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించేందుకు అంగీకరింపజేసిందని విమర్శించారు.
- ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారని ప్రధాని జోస్యం చెప్పారు.



# ఏపీ సీఎం
## చంద్రబాబు దంపతులకు
## లండన్‌లో ఘన స్వాగతం



అమరావతి: ముఖ్యమంత్రి చంద్రబాబు.. సతీమణి భువనేశ్వరితో కలిసి వ్యక్తిగత పర్యటన నిమిత్తం లండన్ చేరుకున్నారు. ఈ సందర్భంగా సీఎం దంపతులకు అక్కడి తెలుగు కుటుంబాలు ఘన స్వాగతం పలికాయి. తెలుగు వారిని చంద్రబాబు దంపతులు ఆప్యాయంగా పలకరించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ, హెరిటేజ్ ఫుడ్స్ ఎండీగా ఉన్న భువనేశ్వరికి 'ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్' (ఐఓడీ) సంస్థ 2025 సంవత్సరానికి డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును నవంబరు 4న లండన్‌లో ప్రదానం చేయనుంది.

-పేజి 2లో ▶

- వ్యక్తిగత పర్యటన తర్వాత ముఖ్యమంత్రి లండన్ పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీ అవుతారు.
- విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానిస్తారు.
- నవంబరు 6న ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు.

# కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం:



**మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో జరిగిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి హాజరయ్యారు.**

- కుల గణన నిర్వహించి తెలంగాణ దేశానికి రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.
- 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామని, బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలని పిలుపునిచ్చారు.

హైదరాబాద్: కుల గణన నిర్వహించి దేశానికి తెలంగాణ రోల్‌మోడల్‌గా నిలిచిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు చట్టపరంగా ముందుకు వెళ్తున్నామన్నారు. బలహీనవర్గాలన్నీ ఐక్యంగా పోరాడి దీనిని సాధించుకోవాలన్నారు. మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్‌లో నిర్వహించిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన హాజరయ్యారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు కాపు, మున్నూరు కాపు సామాజిక వర్గానికి చెందిన వారంతా ఏకగ్రీవంగా మద్దతు తెలిపారు. ఈ సమావేశంలో పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవననిర్మాణం పూర్తి చేస్తామని ఈ సందర్భంగా పొన్నం హామీ ఇచ్చారు.-పేజి 2లో ▶

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని



2లో

## సచిన్ వినయం, మానవత్వం
### ప్రత్యక్షంగా చూశా: మంత్రి నారా లోకేశ్



అమరావతి: క్రికెట్ దిగ్గజం సచిన్ తెందూల్కర్‌ను విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి లోకేశ్ కుటుంబ సభ్యులు కలిశారు. తన జీవితంలో ఇది ఒక 'ఫ్యాన్ బాయ్ మోమెంట్' అంటూ లోకేశ్ తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు. సచిన్ వినయం, మానవత్వం గురించి విన్నవన్నీ నిజమేనని, వాటిని ప్రత్యక్షంగా చూడటం గర్వకారణమని పేర్కొన్నారు. తరతరాల క్రికెటర్లకు ప్రేరణగా నిలిచిన సచిన్, కేవలం క్రికెట్ దేవుడిగానే కాకుండా మానవత్వానికి ప్రతీక అని కొనియడారు. అనంతరం ఐసీసీ ఛైర్మన్ జైషా ఫ్యామిలీతోనూ లోకేశ్ కుటుంబం భేటీ అయింది. క్రికెట్, యువత భాగస్వామ్యం, భారత క్రీడా భవిష్యత్తుపై చర్చలు జరిగాయన్నారు.

-పేజి 2లో ▶

## తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది: మంత్రి సంధ్యారాణి



కాశీబుగ్గ: శ్రీకాకుళం జిల్లా కాశీబుగ్గలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోందని మంత్రి సంధ్యారాణి విమర్శించారు. తొక్కిసలాటపై రాజకీయాలు చేయడం దుర్మార్గమన్నారు. వైకాపా చర్యలు ప్రజాస్వామ్య విలువలు,

-పేజి 2లో ▶


## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



హైదరాబాద్: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రచారంలో భాజపాను విమర్శించి మజ్లిస్ ఓట్లు పొందాలని కాంగ్రెస్ కుట్ర చేస్తోందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్‌కు ఓటు వెయ్యకపోతే సన్నబియ్యం రద్దవుతాయని ప్రజలను సీఎం బెదిరిస్తున్నారని విమర్శించారు.

-పేజి 2లో

## హైదరాబాద్‌లో పలు చోట్ల భారీ వర్షం



హైదరాబాద్: నగరంలోని పలు ప్రాంతాల్లో ఆదివారం సాయంత్రం భారీ వర్షం కురిసింది. కుత్బుల్లాపూర్, బహదూర్‌పల్లి, జీడిమెట్ల, లింగంపల్లి, కూకట్‌పల్లి, సికింద్రాబాద్, జూబ్లీహిల్స్, మాదాపూర్, పంజాగుట్ట తదితర ప్రాంతాల్లో కురిసిన వర్షానికి రహదారుల జలమయమయ్యాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు చోట్ల ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. రహదారులపై వాహనాలు నెమ్మదిగా కదులుతున్నాయి.

# సంపాదకీయం

## నార్సిస్టిక్ జగన్

“ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సృష్టించిన విపత్తు ఈ మొంథా తుఫాను” అని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అదే సమయంలో “ముఖ్యమంత్రిగా లేకపోయినా తుఫాను నుంచి ప్రజలను కాపాడిన ఏకైక మగాడు జగన్‌రెడ్డి” అని తన సొంత మీడియాలో ప్రచారం చేయించుకున్నారు. సాధారణ ప్రజలకు ఈ రెండు వ్యాఖ్యానాలు వింతగా అనిపిస్తాయి. మొంథా తుఫానును చంద్రబాబు సృష్టించడం ఏమిటి? ప్రకృతి విపత్తు సంభవించి ప్రజలు అవస్తలు పడాలని చంద్రబాబే కాదు%-% జగన్‌రెడ్డి కూడా కోరుకోరు కదా! అదే సమయంలో ముఖ్యమంత్రిగా లేకపోయినా ఈ విపత్తు నుంచి ప్రజలను కాపాడిన ఏకైక మగాడు అని తనకు తానే కితాబు ఇప్పించుకోవడం వింతల్లోకెల్లా వింత. నిజానికి తుఫాను తీరం దాటినప్పుడు ఆయన రాష్ట్రంలోనే లేరు. బెంగళూరులో ఉన్నారు. తుఫాను ముప్పు తగ్గిన తర్వాత రాష్ట్రానికి వచ్చి ముఖ్యమంత్రి చంద్రబాబును కాసేపు తిట్టి మళ్లీ బెంగళూరు వెళ్లిపోయారు. గత ఏడాది బుడమేరుకు వరద వచ్చినప్పుడు కూడా జగన్‌రెడ్డి ‘ఇది మనిషి సృష్టించిన విపత్తు’ అని విమర్శించారు. జగన్‌రెడ్డి ప్రవర్తన చూసిన వారికి వింతగా ఉంటుంది. దీన్ని లోతుగా అధ్యయనం చేస్తే ఆయన ‘నార్సిస్టిక్ డిజార్డర్’ అనే మానసిక సమస్యతో బాధపడుతున్నట్టు స్పష్టమవుతుంది. అంతర్జాతీయంగా పేరొందిన అమెరికాలోని మయో క్లినిక్ ఈ వ్యాధి ఉన్న వారిలో కనిపించే లక్షణాలను స్పష్టంగా నిర్వచించింది. ఈ వ్యాధి లక్షణాలలో ప్రముఖమైనది... ఒక వ్యక్తి తనకు తాను గొప్పవాడిగా భావిస్తూ అధిక ప్రాముఖ్యత ఇచ్చుకోవడం, దీనితోపాటు విపరీతమైన అహంభావం కలిగి ఉండటం! అర్హత లేని సందర్భాలలో కూడా తనను గొప్పగా ఊహించుకొని తనను తాను ప్రేమించుకుంటూ ఇతరులు కూడా తనను అభినందించాలని, సన్మానించడం ద్వారా గుర్తించాలని కోరుకుంటారు. ఇతరుల పట్ల కనీస సానుభూతి ఉండదు. తనను ప్రతి ఒక్కరూ నిరంతరం ప్రశంసించాలని కోరుకుంటూ తన గొప్పతనాన్ని అతిగా ఊహించుకుంటారు. తానొక ప్రత్యేకమైన వ్యక్తినని, ప్రత్యేక గౌరవానికి అర్హుడనని నమ్ముతూ మితిమీరిన ప్రశంసలకోసం ఎదురుచూస్తుంటారు. ఇతరులు ఏమనుకుంటారో అన్న చింత ఉండదు. అపరిమిత విజయాలను సాధించానని, అంతులేని అధికారం అనుభవిస్తున్నానని, అందగాడినని%-%మొత్తంగా తానొక ప్రత్యేకమైన వ్యక్తినని ఊహాలోకంలో విహరిస్తుంటారు. తాను చేసిన పనులను అసాధారణ ఘనకార్యాలుగా మిగతా వారంతా భావించాలని, తాను ఏమి చేసినా, చెప్పినా ఇతరులు ప్రశ్నించకుండా అనుసరించాలని కోరుకుంటారు. ఇతరుల అవసరాలు, మనోభావాలు వారికి పట్టవు. తనను ప్రత్యేకమైన వాడిగా గుర్తించని వారినందరినీ శత్రువులుగా భావిస్తారు. అలాంటి వారి పట్ల దురుసుగా వ్యవహరిస్తారు. తమకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభించనప్పుడు వారికి కోపం వస్తుంది. సహనం నశిస్తుంది. ఇలా చెప్పుకొంటూ పోతే సాధారణ మనుషులలో కనిపించని అనేక లక్షణాలు ఈ వ్యాధితో బాధపడుతున్న వారిలో ఉంటాయి. వైద్య పరిభాషలో ఇదొక తీవ్రమైన మానసిక సమస్య. దీనికి మందులు కూడా ఉండవు. ఈ సమస్యతో బాధపడుతున్న వారికి దూరంగా ఉండటమే మందు అని వైద్యులు చమత్కరిస్తుంటారు. జగన్మోహన్‌రెడ్డి రాజకీయాల్లోకి వచ్చే వరకు అతని గురించి ప్రజలకు తెలియదు. రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత, ముఖ్యంగా ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన తర్వాత అతడి ప్రవర్తనను గమనిస్తే... తనలో నార్సిస్టిక్ డిజార్డర్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయని ఎవరైనా అంగీకరించాల్సిందే! ముఖ్యమంత్రి అయిన కొత్తలో ప్రభుత్వ కార్యక్రమాలలో పాల్గొనే వారితో ‘సీఎం సర్’ అన్న ప్లకార్డులు ప్రదర్శింపజేసేవారు. తాను ధరించిన టోపీలపై కూడా ‘సీఎం సర్’ అని రాసి ఉండటం చూశాం. ఈ దేశంలో ఎంతో మంది ముఖ్యమంత్రులుగా పనిచేశారు. వాళ్లెవ్వరూ ‘సీఎం సర్’ అన్న ప్లకార్డులు ప్రదర్శింపజేసుకోలేదు. అంటే, జగన్‌రెడ్డి మాత్రమే ముఖ్యమంత్రిగా తాను ప్రత్యేకమని, ప్రజలందరూ తనను అభిమానించి ప్రత్యేకంగా గుర్తించి గౌరవించాలని కోరుకున్నారన్న మాట! తన మాటకు ఎదురు చెప్పిన వారిని ఆయన దారుణంగా అవమానించేవారు. బహుశా ఈ కారణం వల్లనే కాబోలు అఖిల భారత సర్వీసు అధికారులు సైతం ఆయన ముందు మోకరిల్లేవారు. ఇది కూడా ఆ వ్యాధి లక్షణమే! నిన్నగాక మొన్న వైద్య కళాశాలలను పీపీపీ మోడల్లో నిర్మించాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని విమర్శిస్తూ... అధికారంలో ఉన్నప్పుడు తాము నిర్మించిన వైద్య కళాశాల భవనాలను చూసిన వారంతా ‘ఆహా’ అని మెచ్చుకోవాలని, తనకు శాలువాలు కప్పి సత్కరించాలని చెప్పుకొచ్చారు. ఇది కూడా సదరు మానసిక సమస్యతో బాధపడుతున్న వారిలో కలిగే భావనే. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నంతకాలం ఇలాంటి సందర్భాలను ఎన్నింటినో చూశాం! ఇప్పుడు అధికారం కోల్పోయినప్పటికీ... తాను అధికారంలో ఉన్నప్పుడు ప్రజలంతా సుభిక్షంగా ఉన్నారని, ఇప్పుడు అష్టకష్టాలు పడుతున్నారని తాను నమ్ముతూ, అందర్నీ నమ్మవలసిందిగా కోరుతున్నారు. ఇది కూడా నార్సిస్టిక్ వ్యాధి లక్షణమే. తమాషా ఏమిటంటే, జగన్‌రెడ్డిలో కనిపిస్తున్న వ్యాధి లక్షణాలు ఆయన చుట్టూ ఉన్న వారిలోనూ కనిపిస్తున్నాయి. కాకపోతే తక్కువ స్థాయిలో! జగన్ తన గురించి ఎంత గొప్పగా ఊహించుకుంటారో.. ఆయనని అభిమానించేవారు కూడా అదే విధంగా ఆయన గురించి గొప్పగా ప్రచారం చేస్తుంటారు. ఒక్క మాటలో చెప్పాలంటే, ఈ మూక అంతా ఊహాలోకంలో విహరిస్తుంటారు. నిజానికి జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు వారికి పెద్దగా ఒరిగింది ఏమైనా ఉందా అంటే అది కూడా కనిపించదు. శరభ శరభ అని కీర్తించడంతోపాటు రాజకీయ ప్రత్యర్థులపై బురద చల్లినందుకు మహా అయితే నెలవారీ చెల్లింపులు అందుతూ ఉండొచ్చు. సోషల్ మీడియాలో జగన్ మద్దతుదారులు పెడుతున్న పోస్టులను చూస్తే ఆయన తల్లి విజయమ్మకు కూడా నా బిడ్డలో ఇన్ని అసాధారణ లక్షణాలు ఉన్నాయా అన్న అనుమానం కలగకమానదు. తనను తాను జగన్ ఎలా ఊహించుకుంటారో ఆయన మద్దతుదారులు కూడా అలానే తలచుకొని పోస్టులు పెడతారు. మొత్తంగా జగన్‌రెడ్డి అనే అతను ఒక అసాధారణ వ్యక్తి అని వారంతా నమ్ముతారు. జగన్ లాంటి వాడు మళ్లీ పుట్టడని కూడా ప్రచారం చేస్తారు. ఒక రకంగా ఇది నిజమే. నార్సిస్టిక్ వ్యాధి లక్షణాలు ముదిరిన జగన్ లాంటి వాడు మళ్లీ ఎప్పుడు పుడతాడో చెప్పలేం!

### ఆయనేం చేసినట్లు?

ఇప్పుడు మొంథా తుఫాను గురించి జగన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల విషయానికి వద్దాం! ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు నష్టపోయిన ప్రజలను ప్రభుత్వాలు మరింత మెరుగ్గా ఆదుకోవాలని కోరడం లేదా బాధితులకు సహాయం చేయడంలోగానీ, ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవడంలోగానీ విఫలమయ్యారని విమర్శించడం సహజం. జగన్‌రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు ఒక్కసారే ప్రకృతి విపత్తు సంభవించింది. అప్పుడు ఆయన పెద్దగా హైరానా పడలేదు. ‘నేను ప్రార్థన బాగా చేస్తాను. అయినా ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తే మనం ఏం చేయగలం? జరిగేది ఏదో జరుగుతుంది’ అని నిర్వేదంగా వ్యాఖ్యానించారు. రైతులు, ఇతర బాధితులలో మనోధైర్యం కల్పించే ప్రయత్నం కూడా చేయలేదు. అంతా విధి లిఖితం అని సరిపెట్టుకోమన్నారు. ఇప్పుడు అదే మనిషి మొంథా తుఫాను ముఖ్యమంత్రి చంద్రబాబు సృష్టించిన విపత్తు అని అలవోకగా అనేశారు. నార్సిస్టిక్ వ్యాధి ఉన్నవారు ఇతరులను కించపరుస్తారని వైద్యులు చెబుతారు. దీన్నిబట్టి జగన్‌రెడ్డిలో ఆ లక్షణం ఉన్నట్టే కదా? ఏ ముఖ్యమంత్రి అయినా పకృతి వైపరీత్యాలు సంభవించాలని కోరుకుంటారా? లేదా విపత్తులను సృష్టిస్తారా? ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు అవినీతి జరిగిందని విన్నాం. శవాలపై పైసలు ఏరుకోవడం చూశాం. అంతేగానీ తుఫానులకు ఫలానా ముఖ్యమంత్రి కారణం అని ఇంతవరకు ఎవరూ విమర్శించలేదు. ఇప్పుడు జగన్ మీడియా, ఆయన సోషల్ మీడియా చేసిన, చేస్తున్న ప్రచారం విషయానికి వద్దాం! ముఖ్యమంత్రిగా లేకపోయినా తుఫాను నుంచి ప్రజలను కాపాడిన ఏకైక మగాడు జగన్ అని కీర్తించుకోవడం ఏమిటి? తుపాను అనంతరం జరిగిన సహాయక చర్యలలో జగన్ పాత్ర ఏముంది? ప్రజలను ఎలా కాపాడారు? ఇలా భావించడం కూడా నార్సిస్టిక్ వ్యాధి లక్షణమే. అర్హత లేకపోయినా తనకు తాను అధిక ప్రాధాన్యత ఇచ్చుకోవడం, తనను అందరూ ప్రశంసించాలని, సన్మానించాలని కోరుకోవడం ఈ వ్యాధి లక్షణాలే కదా! జగనన్న లాంటి సంకల్పం ఉంటే సూర్యుడైనా సలాం కొట్టాల్సిందేనట! మొంథా తుఫానుకు ముందూ వెనుకా జగన్‌రెడ్డి పాత్ర సున్నా! తుఫాను రాష్ట్రంపై విరుచుకుపడినప్పుడు ఆయన అసలు ఏపీలోనే లేరు. తుఫాను తీరం దాటి శాంతించిన తర్వాత మాత్రమే ఆయన తాడేపల్లి ప్యాలెస్‌కు వచ్చారు. ఒక్కరోజు అక్కడే ఉన్నప్పటికీ... అడుగు బయటపెట్టకుండా శుక్రవారం నాడే బెంగళూరు వెళ్లిపోయారు. అంటే తన పాత్ర ఏమీ లేని సందర్భాలలో కూడా ఆయన తనకు తాను భుజకీర్తులు తగిలించుకుంటారన్నమాట! ఇతరులతో కీర్తింపజేసుకుంటారన్నమాట! ఏఐ అంటే ఏమిటో జగన్ ఆ మధ్య తేల్చిపడేశారు. డేటా సెంటర్ నుంచి డేటా తీసుకొని, దానికి మైండ్ అప్లై చేస్తే అదే ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అవుతుందని చెప్పి నవ్వులపాలు అయ్యారు. దీనిపై పలువురు వ్యంగ్యాస్త్రాలు సంధించారుగానీ, అలా చెప్పగలగడం కూడా ఈ వ్యాధి లక్షణమే. తనకు తెలియని అంశం ఏదీ ఉండదని, ఏ విషయమైనా అలవోకగా చెప్పేయగలమన్న మితిమీరిన ఆత్మవిశ్వాసం ఈ వ్యాధి ఉన్న వారికి ఉంటుంది.

## దమ్ముంటే.. సన్నబియ్యం పథకం ఆపి చూడండి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

మొదటి పేజీ తరువాయి

సీఎం హోదాలో ఉన్న వ్యక్తి బెదిరింపు రాజకీయాలు చేయడం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సన్న బియ్యం పథకాన్ని కేంద్రం అమలు చేస్తోందని, రాష్ట్రం వాటా కిలోకు కేవలం రూ.15 మాత్రమేనని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో అమలవుతున్న ఒకే ఒక్క పథకం ‘ఉచిత బస్సు’ మాత్రమేనని చెప్పారు.“సన్న బియ్యం పథకం కాంగ్రెస్‌ది కాదు. సీఎంకు దమ్ముంటే బియ్యం పథకం ఆపిచూడండి. బియ్యంపై కేజీకి కేంద్రం రూ.42 ఇస్తోంది. రాష్ట్రం వాటా రూ.15 మాత్రమే. సన్న బియ్యం పథకం ఎవరిదో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలి. దేశవ్యాప్తంగా ఉచిత బియ్యం పథకం అమలు చేస్తున్నాం. సీఎం వ్యాఖ్యలపై భాజపా తరఫున ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశాం. ఓటు వెయ్యకపోతే పథకం ఆపేస్తామని బెదిరించడం ఎన్నికల నియమావళికి వ్యతిరేకం” అని కిషన్‌రెడ్డి అన్నారు.

## తొక్కిసలాట ఘటనను వైకాపా రాజకీయంగా వాడుకుంటోంది: మంత్రి సంధ్యారాణి

మొదటి పేజీ తరువాయి

మానవత్వానికి విరుద్ధమని మండిపడ్డారు. తొక్కిసలాటపై విచారణకు ఇప్పటికే ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని గుర్తుచేశారు. బాధిత కుటుంబాల బాధను అర్థం చేసుకుని అన్ని వర్గాలు ఐక్యంగా నిలిచి సహాయం చేయాలన్నారు. దుఃఖంలో ఉన్న కుటుంబాల పట్ల వైకాపా నేతలు అనవసర ప్రచారాలు చేయడం దారుణమని చెప్పారు. ప్రజల భద్రత తమ ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమన్నారు.

ఘటనాస్థలాన్ని పరిశీలించిన మంత్రి ఆనం

తొక్కిసలాట నేపథ్యంలో దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఘటనాస్థలాన్ని పరిశీలించారు. స్థానిక ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఆయన పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను మంత్రి ఆదేశించారు.

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని

మొదటి పేజీ తరువాయి

అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గతంలో అమర్నాథ్ గౌడ్‌ను వైకాపా నేతలు పెట్రోల్ పోసి తగులబెట్టినప్పుడు కనిపించని కులం.. జోగిరమేశ్‌కు ఇప్పుడు కనిపిస్తోందా అని ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్దనరావుతో ఆయనకు ఉన్న సంబంధాలు బట్టబయలు అయ్యాయన్నారు. జోగి రమేశ్ ఆదేశాలతోనే నకిలీ మద్యం తయారు చేశానని జనార్దనరావు చెప్పిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. “ఈ కేసులో ఎంతటివారున్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. నకిలీ మద్యం గుట్టు విప్పుతుంటే వైకాపా నాయకుల బండారం బట్టబయలవుతోంది. దొంగిలించిన సొమ్మును బందిపోట్లు అడవిలో దాచినట్లు ఆ పార్టీ నేతలు ఆఫ్రికా దేశాల్లో పెట్టుబడులు పెట్టారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర జరిగింది. నకిలీ మద్యం మాటే వినిపించకుండా ప్రతి బాటిల్ స్కాన్ చేసి అమ్మే ఏకైక రాష్ట్రం ఏపీ” అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేసేందుకు సాహితీవేత్తలు కృషి చేయాలి: వెంకయ్యనాయుడు




కడప: తెలుగువారు ఏ ప్రాంతంలో ఉన్నా మాతృభాషలో మాట్లాడటాన్ని అలవాటు చేసుకోవాలని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కోరారు. ఉత్తర ప్రత్యుత్తరాలు తెలుగులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాలను ఆయన కోరారు. కడపలోని సీపీ బ్రౌన్ గ్రంథాలయంలో డాక్టర్ జానమద్ది హనుమచ్ఛాస్త్రి శతజయంతి ముగింపు ఉత్సవాల్లో వెంకయ్యనాయుడు పాల్గొని మాట్లాడారు. తెలుగు భాష కోసం సీపీ బ్రౌన్ తన జీతాన్ని జీవితాన్ని త్యాగం చేస్తే.. కడపలో ఆయన పేరుతో గ్రంథాలయం నెలకొల్పేందుకు హనుమచ్ఛాస్త్రి విశేషంగా కృషి చేశారని కొనియాడారు. సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు సాహితీవేత్తలంతా కృషి చేయాలని కోరారు. జానమద్ది సాహితీ పీఠం పేరుతో ఆయన కుమారుడు, ట్రస్టీ విజయ్ భాస్కర్ ఏటా తెలుగు సాహితీవేత్తలను సత్కరించడం చాలా సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జ్యోతిర్మయి తెలుగులో చక్కగా మాట్లాడటం సంతోషంగా ఉందని వెంకయ్య అన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ పంచ సహస్రావధాని మేడసాని మోహన్, కర్ణాటకలో 20లక్షల పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేసిన అంకె గౌడ, ప్రముఖ రంగస్థల నటుడు గుమ్మడి గోపాలకృష్ణ, ప్రముఖ సాహితీవేత్త అనంత పద్మనాభరావులను సత్కరించారు. అంతకుముందు సీపీ బ్రౌన్ గ్రంథాలయాన్ని వెంకయ్యనాయుడు సందర్శించారు. అక్కడ ఉన్న పుస్తకాలు, తాళపత్ర గ్రంథాల గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రంథాలయ అభివృద్ధికి స్వర్ణ భారత్ ట్రస్ట్ తరఫున ఆయన రూ.5లక్షల విరాళం ప్రకటించారు.

## కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర: మంత్రి అనగాని




అమరావతి: నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి, వైకాపా నేత జోగి రమేశ్ రెడ్ హ్యాండెడ్‌గా దొరికిపోయారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. గతంలో అమర్నాథ్ గౌడ్‌ను వైకాపా నేతలు పెట్రోల్ పోసి తగులబెట్టినప్పుడు కనిపించని కులం.. జోగిరమేశ్‌కు ఇప్పుడు కనిపిస్తోందా అని ప్రశ్నించారు. నకిలీ మద్యం కేసులో ఏ1 నిందితుడు జనార్దనరావుతో ఆయనకు ఉన్న సంబంధాలు బట్టబయలు అయ్యాయన్నారు. జోగి రమేశ్ ఆదేశాలతోనే నకిలీ మద్యం తయారు చేశానని జనార్దనరావు చెప్పిన విషయం వాస్తవం కాదా? అని నిలదీశారు. “ఈ కేసులో ఎంతటివారున్నా చట్టం తన పని తాను చేసుకుపోతుంది. నకిలీ మద్యం గుట్టు విప్పుతుంటే వైకాపా నాయకుల బండారం బట్టబయలవుతోంది. దొంగిలించిన సొమ్మును బందిపోట్లు అడవిలో దాచినట్లు ఆ పార్టీ నేతలు ఆఫ్రికా దేశాల్లో పెట్టుబడులు పెట్టారు. కూటమి ప్రభుత్వంపై బురద జల్లేందుకే వైకాపా నేతల నకిలీ మద్యం కుట్ర జరిగింది. నకిలీ మద్యం మాటే వినిపించకుండా ప్రతి బాటిల్ స్కాన్ చేసి అమ్మే ఏకైక రాష్ట్రం ఏపీ” అని అనగాని సత్యప్రసాద్ అన్నారు.

## పాక్‌లో ఉగ్రస్థావరాలపై బాంబులు..

మొదటి పేజీ తరువాయి

తేజస్వీ యాదవ్‌ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా అంగీకరించేందుకు హస్తం పార్టీ ఎప్పుడూ సిద్ధంగా లేదు. కానీ.. కాంగ్రెస్ తలపై తుపాకీ ఎక్కుపెట్టి మరీ ఆర్జేడీ ఆ అవకాశాన్ని దక్కించుకుంది. ఎన్నికల అనంతరం ఆ పార్టీల నేతలు పరస్పరం పోట్లాడుకుంటారు. మహా కుంభమేళాను ఇరు పార్టీల నేతలు అవమానించారు. ఓ కాంగ్రెస్ నేత ఛఠ్ పూజను అపహాస్యం చేశారు. ఇకపై ఎవరూ అలా చేసేందుకు ధైర్యం చేయనంతగా వారికి గుణపాఠం నేర్పాలి”

“జాతీయ భద్రత, సైన్యానికి మా ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. ‘వన్ ర్యాంక్ వన్ పెన్షన్’ను అమలు చేస్తోంది. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశాం. ఉగ్రవాదులను వారి గడ్డపైనే శిక్షించాలని ప్రతిజ్ఞ చేశాం. ‘ఆపరేషన్ సిందూర్’ రూపంలో దాన్ని నెరవేర్చాం. పొరుగు దేశంలోని ఉగ్రస్థావరాలపై దాడులు చేస్తున్నప్పుడు.. కాంగ్రెస్ రాజకుటుంబానికి నిద్ర కరవైంది. ‘ఆపరేషన్ సిందూర్’ షాక్ నుంచి పాక్, కాంగ్రెస్‌లు ఇంకా కోలుకోలేదు” అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

**‘చొరబాటుదారులను తరిమికొట్టాలి’..**

ఇందిరా గాంధీ హత్య అనంతరం చెలరేగిన హింసను ప్రస్తావిస్తూ.. “1984లో దాదాపు ఇదే సమయంలో దిల్లీలో సిక్కులను ఊచకోత కోశారు. ఈ మారణహోమం విషయంలో కాంగ్రెస్ ఇంకా క్షమాపణ చెప్పలేదు. దోషులను ప్రోత్సహిస్తోంది” అని ఆరోపించారు. రాహుల్ గాంధీ చేపట్టిన ‘ఓటరు అధికార్ యాత్ర’ను పరోక్షంగా ఉటంకిస్తూ.. చొరబాటుదారులను కాపాడేందుకే ఈ ర్యాలీ నిర్వహించారని, వారిని తరిమికొట్టాలన్నారు. ఎన్డీయే మేనిఫెస్టోలో నిజాయతీ, దార్శనికత కనిపిస్తోందని, ప్రతిపక్షాల హామీల పత్రం మొత్తం అబద్ధాలతో నిండి ఉందని విమర్శించారు.

## చెరువులోకి దిగి.. రాహుల్ గాంధీ చేపల వేట

మొదటి పేజీ తరువాయి

అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ బిహార్‌లో పర్యటిస్తున్నారు. ఈ క్రమంలోనే బెగుసరాయ్ జిల్లాలో ఆయన మత్స్యకారులతో కలిసి చేపల వేట నిర్వహించారు. దీనికి సంబంధించిన దృశ్యాలను కాంగ్రెస్ పార్టీ ‘ఎక్స్’ వేదికగా పోస్ట్ చేసింది.

మాజీ మంత్రి, వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ వ్యవస్థాపకుడు, విపక్ష కూటమి డిప్యూటీ సీఎం అభ్యర్థి ముకేశ్ సాహ్నీతో కలిసి రాహుల్ గాంధీ బోటు సాయంతో ఓ చెరువులోకి వెళ్లారు. ఈ క్రమంలోనే చేపలు పట్టేందుకుగానూ ముకేశ్ సాహ్నీ నీళ్లలోకి దిగి వలవేశారు. కాసేపటికి రాహుల్ గాంధీ సైతం నీళ్లలో దూకారు. మత్స్యకారులతో కలిసి చేపలు పట్టారు. ఈత కొట్టారు.

ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ జాలర్లతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నట్లు కాంగ్రెస్ తెలిపింది. వేట నిషేధిత కాలంలో మత్స్యకారుల కుటుంబాలకు రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం, బీమా సదుపాయం, చేపల మార్కెట్‌ల ఏర్పాటు, మత్స్య సంపద కోసం జలవనరుల పునరుద్ధరణ వంటి హామీలు ఇచ్చినట్లు వెల్లడించింది.

## ‘సీఎంఎస్-03’ ప్రయోగం విజయవంతం..

మొదటి పేజీ తరువాయి

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ నిర్వహించిన ‘సీఎంఎస్-03’ ప్రయోగం విజయవంతమైంది. ‘ఎల్‌వీఎం3-ఎం5’ వాహక నౌక ద్వారా ఈ సమాచార ఉపగ్రహాన్ని జియో సింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్ (జీటీవో)లోకి శాస్త్రవేత్తలు విజయవంతంగా ప్రవేశపెట్టారు. ఈ మేరకు ఇస్రో ఛైర్మన్ నారాయణన్ ప్రకటన చేశారు. శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ షార్ నుంచి ఆదివారం సాయంత్రం 5.26 నిమిషాలకు ఈ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ఉపగ్రహం బరువు 4,410 కిలోలు. భారత భూభాగం నుంచి స్వదేశీ రాకెట్ ద్వారా ఈ కక్ష్యలోకి ప్రయోగించిన శాటిలైట్లన్నింటిలోకీ ఇదే అత్యంత బరువైనది.

“సీఎంఎస్-03 ప్రయోగం విజయవంతం కావడం ఆనందంగా ఉంది. ఇందులో కీలకపాత్ర పోషించిన అందరికీ అభినందనలు. ఈ ప్రయోగంతో భారత్ మరో ఘనత సాధించింది. శాస్త్రవేత్తలు, సిబ్బంది కృషి వల్లే ఇదంతా సాధ్యమైంది. ఆత్మనిర్భర్ భారత్ దిశగా ఇస్రో అడుగులు వేస్తోంది” అని ఇస్రో ఛైర్మన్ నారాయణన్ తెలిపారు.

మన సాగరశక్తికి నింగి నుంచి దన్ను

సీఎంఎస్-03 ఉపగ్రహం ద్వారా సమాచార వ్యవస్థ మెరుగుపడటంతో పాటు సముద్ర వాతావరణ పరిస్థితులను తెలుసుకునే వెసులుబాటు కలగనుంది. ప్రధానంగా భారత నౌకాదళం కోసం దీన్ని రూపొందించారు. సాగర జలాల్లో మోహరించిన మన యుద్ధనౌకలు, జలాంతర్గాములు, భూ నియంత్రణ కేంద్రాలతో భద్రమైన కమ్యూనికేషన్లు సాగించేందుకు ఈ శాటిలైట్ తోడ్పాటు అందిస్తుంది. భారత తీరం నుంచి 2వేల కిలోమీటర్ల దూరం వరకూ విస్తరించిన సాగరజలాల్లో సేవలు అందించగలదు. దీన్ని జీశాట్-7ఆర్ అని కూడా పిలుస్తారు. 2013 నుంచి సేవలు అందిస్తున్న జీశాట్-7 స్థానంలో దీన్ని ప్రయోగించారు.

## ఏపీ సీఎం చంద్రబాబు దంపతులకు లండన్‌లో ఘన స్వాగతం

మొదటి పేజీ తరువాయి

హెరిటేజ్ ఫుడ్స్‌కు ‘ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్’ విభాగంలో గోల్డెన్ పీకాక్ అవార్డునూ ఆ సంస్థ ఎండీ హోదాలో అదే వేదికపై భువనేశ్వరి అందుకోనున్నారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ప్రజాసేవ, సామాజిక సాధికారతకు పాటుపడుతున్నందుకు భువనేశ్వరిని విశిష్ట వ్యక్తిగా గుర్తిస్తూ ఐఓడీ సంస్థ డిస్టింగ్విష్డ్ ఫెలోషిప్ అవార్డును అందిస్తోంది. ఈ కార్యక్రమం లండన్‌లోని గ్లోబల్ కన్వెన్షన్‌లో జరగనుంది. గతంలో మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, హిందూజా గ్రూప్ కో ఛైర్మన్ గోపీచంద్, ఆదిత్య బిర్లా సెంటర్ ఫర్ కమ్యూనిటీ ఇనిషియేటివ్స్ ఛైర్‌పర్సన్ రాజశ్రీ బిర్లా తదితరులు ఈ అవార్డును అందుకున్నారు. వ్యక్తిగత పర్యటన తర్వాత సీఎం లండన్ పారిశ్రామికవేత్తలు, ప్రవాసాంధ్రులతో భేటీ అవుతారు. విశాఖలో జరగనున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుకు వారిని ఆహ్వానిస్తారు. నవంబరు 6న ఆయన తిరిగి అమరావతికి చేరుకుంటారు.

## కోకాపేటలో మున్నూరుకాపు భవననిర్మాణం పూర్తి చేస్తాం:

మొదటి పేజీ తరువాయి



ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని నియమించాలి

మరోవైపు యూసుఫ్‌గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డివిజన్ ఇన్‌ఛార్జి, ముఖ్య నేతలతో మంత్రులు పొన్నం ప్రభాకర్, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమావేశమయ్యారు. ఉప ఎన్నికలో పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం వేగవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు. యూసుఫ్‌గూడా డివిజన్‌లో డోర్ టు డోర్ ప్రచారం నిర్వహించాలని, ఇంటింటికీ ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని సూచించారు. ప్రతి 100 ఓటర్లకు ఒక ఇన్‌ఛార్జిని ఏర్పాటు చేసి..వాళ్లంతా ఓటు వేసేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

# ఐఐటీ హైదరాబాద్ - రూరల్ డెవెలప్మెంట్ సెంటర్ అధ్వర్యంలో ప్రేరణ కార్యక్రమం..

- గ్రామీణప్రాంత విద్యార్థుల అభివృద్ధి కై ఇన్స్పిరేషన్, మోటివేషన్ కార్యక్రమం..
- ముఖ్య అతిథిగా హాజరైనా జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్..











**సంగారెడ్డి జిల్లా నవంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి**

ఐఐటి–హైదరాబాద్ నందు ఏర్పాటు చేసిన ప్రేరణ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థుల మెరుగైన భవిష్యత్తుకు ఐఐటి హైదరాబాద్, రూరల్ డెవెలప్మెంట్ సెంటర్ అధ్వర్యంలో నిర్వహించిన "ప్రేరణ" ఒక మంచి కార్యక్రమం అని, మారుతున్న సమాజానికి అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తు పై పట్టు సాధించే విధంగా ఈ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. విద్యార్థులు చిన్నప్పటి నుండే మంచిలక్ష్యాలనునిర్దేశించికొని, వాటిని సాధించే విధంగా కృషి చేయాలని, విజయం ఎవ్వరిని ఊరికే వరించదని, కష్టపడి చదివినప్పుడే విజయ తీరాలను చేరుకోగళం అన్నారు. ప్రస్తుత సమాజంలో పురుషులు, మహిళలు అనే తేడా లేకుండా మహిళలు పురుషులతో సమానంగా అన్నిరంగాలలోరానిస్తున్నారనిఅన్ని రంగాలలో మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని, మహిళలు నిర్భయంగా ముందుకు వచ్చి, స్త్రీ శక్తిని చాటాలని పిలునిచ్చారు. ముఖ్యంగా జిల్లాలో మహిళల భద్రతకు జిల్లా పోలీసు శాఖ కట్టుబడి ఉందని, మహిళల రక్షనార్ధమై జిల్లా వ్యాప్తంగా షి-టీమ్ బృందాలను ఏర్పాటు చేసి, మహిళల, బాలల రక్షణకు కృషి చేయడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా పోక్సో, అత్యాచార కేసులలో బాధిత మహిళలకు భరోసానిస్తూ భరోసా సిబ్బంది అన్ని రకాల సేవలను ఒకే చోట అందించడం జరుగుతుంది అన్నారు. ఆన్లైన్ మోసాలకు సంభందించి చిన్న పిల్లలకు, బాలికలు ఎదుర్కొంటున్న వివిధ రకాల సైబర్ మోసాల గురించి అవగాహన కల్పించడం జరుగుతుంది అన్నారు. సైబర్ మోసాల గురించి జిల్లా సైబర్ వారియర్ సిబ్బంది మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు చిన్న పిల్లలే టార్గెట్ గా చేసుకొని ఆన్లైన్ గేమ్స్ మాటున తప్పుడు లింక్స్ పంపుతూ పిల్లలను గేమ్స్ కు బానిసలయ్యే ల చేస్తూ వివిధ రకాల సైబర్ నేరాలను పాలపడుతున్నారని, తల్లిదండ్రులుగా పిల్లలను, వారి కదలికలను, మరియు వారు ఏ విధమైన గేమ్స్ అడుతున్నారని, ఏఏ సైట్ లను వెతుకుతున్నారని కనిపెట్టాలని అన్నారు. సైబర్ నేరాల గురించి అవగాహన కలిగి, అప్రమత్తంగా ఉండాలని అన్నారు. జిల్లా షి–టీం, భరోసా సిబ్బంది మాట్లాడుతూ.. మహిళలు, బాలికలు మీకు జరిగిన అన్యాయాన్ని గురించి నిర్భయంగా షి టీం తో చెప్పుకోవాలని, షి టీం బృందాలు మీ సమస్య తక్షణ పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అన్నారు.

ఈ కార్యక్రమంలో డా. హిమబిందు, ఎమ్.ఏ.ఈ. విభాగం, డా. శుహిత, ఎల్.ఏ. విభాగం, డా. అర్విండ్, సి.ఎస్.ఈ. విభాగం, డా. ప్రేమ్‌పాల్, ఫిజిక్స్ విభాగం, డా. మయుఖ్ పహారి, ఫిజిక్స్ విభాగం, సతీష్ - రూరల్ డెవెలప్మెంట్ సెంటర్ అసోసియేట్ ప్రొఫెసర్, కంది మండల విద్యాధికారి, ఇన్స్పెక్టర్ ప్రవీణ్ రెడ్డి, సంగారెడ్డి రూరల్ ఇన్స్పెక్టర్ క్రాంతి, షి–టీం ఎస్ఐ, భరోసా, సైబర్ వారియర్స్ సిబ్బంది మరియు వివిధ ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విధ్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎర్రబెల్లి సతీష్ రావు జన్మదిన వేడుకలు...

- జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కృష్ణారావు...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ డివిజన్ ఇన్చార్జ్ ఎర్రబెల్లి సతీష్ రావు జన్మదిన వేడుకలు ఎల్లమబండ లోని గోధా కృష్ణ ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ఇన్చార్జ్, కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణ రావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన ఎర్రబెల్లి సతీష్ రావుతో కేక్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శే లింగంపల్లి నియోజకవర్గం చెందిన బి.ఆర్.ఎస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు డివిజన్ ప్రజలు పాల్గొని సతీష్ రావుని ఆశీర్వదించారు.

## మునిసిపాలిటీని 15 కోట్ల రూపాయల UIFD నిధులతో అవినీతి లేకుండా పట్టణ మౌలిక సదుపాయాలను అభివృద్ధిచేయాలి.

- గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విశాల్ కుమార్ బగేలికార్



**సదాశివపేట నవంబర్ 2 తెలుగు వెలుగు ప్రతినిధి**

సదాశివపేట గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ విడుదల చేసిన ప్రెస్ మీట్‌లో కమిషనర్ సదాశివపేట మునిసిపాలిటీని 15 కోట్ల రూపాయల %ఖ×ఖీణ% నిధులతో అవినీతి లేకుండా సదాశివపేట పట్టణ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాలని మరియు సదాశివపేట పౌరులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని అభ్యర్థించారు. నగరంలో కమిషనర్ కుక్క కాటు, పారిశుధ్యం మరియు వార్డులలో పరిశుభ్రత వంటి అనేక అంశాలపై దృష్టి పెట్టాలి. ముఖ్యంగా సదాశివపేటలోని కొత్త కాలనీలలో రోడ్లు మరియు డ్రైనేజీలు లేవని సదాశివపేట గ్రాడ్యుయేట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు విశాల్ కుమార్ బగేలికార్ అన్నారు, ఈ ప్రెస్ మీట్‌లో జనరల్ సెక్రటరీ రాధాకృష్ణ సభ్యులు పరమాత్మ మరియు పరమేష్ పాల్గొన్నారు.

## డి సునీత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి, సునీత రెడ్డి ఐపీఎస్ గా పదోన్నతి పొందిన సందర్భంగా మహేశ్వరం లోని డీసీపీ కార్యాలయంలో తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సమితి నాయకులు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్టు బి. వెంకటేశ్వర్లు, తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ రాష్ట్ర అధ్యక్షుడు పిసాటి జంగారెడ్డిలు సునీత రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు.

## సంక్షేమమే ధ్యేయంగా అభివృద్ధే లక్ష్యంగా సాగుతున్న ప్రజాపాలనను ఆశీర్వదించండి...

- టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

అభివృద్ధి సంక్షేమం కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని అలాగే జూబ్లీహిల్స్ ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించగల నాయకుడు నవీన్ యాదవ్ మాత్రమే నని టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కోసం కాంగ్రెస్‌ను గెలిపించాలని, నవీన్ యాదవ్‌కు ఒక అవకాశం ఇచ్చి మీ విలువైన ఓటుతో ఆదరించాలని ఓటర్లను కోరుతు ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ పరిధిలో ఇంటింటికి తిరుగుతూ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం విస్తృత ప్రచారం నిర్వహించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ కాంటెస్టెడ్ కార్పొరేటర్ మోసిన్, మాజీ కార్పొరేటర్ కంజర్ల సదాశివ యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజ్ కుమార్ గౌడ్, రూపేష్, మొహమ్మద్ సర్దర్, ఐలయ్య యాదవ్, శ్రీనివాస్ గౌడ, కళ్యాణ్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు నరసింహారావు, బివిఆర్ చౌదరి, రత్నకుమారి, రాజేశ్వరీ, లక్ష్మీ, రాజ్ కుమార్ గౌడ్, జై సూర్య, కమిటీ సభ్యులు ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పేదలు, రైతులు, ఉద్యోగులు, నిరుద్యోగ పక్షాన ఉంటుంది. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, సన్నవడ్లకు 500 రూపాయలు బోనస్, ఇందిరమ్మ ఇండ్లు, 10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, మహిళా సోదరిమనులకు ఉచిత బస్సు, మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉచిత సన్నబియ్యం, 200 యూనిట్స్ ఉచిత కరంట్, 500 రూపాయలకె ఉచిత గ్యాస్ నిరుద్యోగులకు 80000 ఉద్యోగాలు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి రేవంతరెడ్డి నాయకత్వంలో ప్రజా పాలనలో భాగంగా పేద ప్రజలకు ఇంటింటికి అందుతున్నాయి అన్నారు. రాష్ట్రంలో సమగ్ర అభివృద్ధి జరుగుతుందని, కాంగ్రెస్ పార్టీ ద్వారానే అభివృద్ధి సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నరసింహా యాదవ్, మస్తాన్ రెడ్డి, రాము గౌడ్, అరుణ్ గౌడ్, ఎం.రాము, శేఖర్ గజానంద్, కనకయ్య, శివ జెల్ల, మహేష్ ముదిరాజ్, రమాదేవి, గుండ జ్యోతి, భారతమ్మ, లావణ్య, అనిత, కృష్ణవేణి, అహ్మద్, పల్లపు వేణు, చందు, యాదగిరి, సతీష్ రెడ్డి, రవి ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు, మైనారిటీ నేతలు, యువజన కాంగ్రెస్ సభ్యులు భారీగా పాల్గొన్నారు.



## షాద్ నగర్ జాతీయ రహదారిపై విద్యార్థుల మెరుపు ధర్నా

- వందలాదిగా రోడ్డుపైకి చేరుకొని ప్రిన్సిపల్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు
- నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల డిగ్రీ కళాశాలలో అసలు ఏం జరిగింది
- షాద్ నగర్ బైపాస్ రహదారిపై దూసుకొచ్చిన విద్యార్థులు

తెలంగాణలోని షాద్ నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ విద్యార్థినిలు వందలాది మంది రోడ్లపైకి వచ్చి మెరుపు ధర్నాకు దిగారు. గురుకుల లో జరుగుతున్న అవినీతి అక్రమాలు అదేవిధంగా తదితర అంశాలపై వారు గుంతెత్తి చాటుతూ ఆదివారం ఉదయం తొమ్మిది గంటల 45 నిమిషాలకు రోడ్డుపైకి వచ్చారు. విద్యార్థినీలను ఆందోళన నుంచి ఆపడానికి అధ్యాపక బృందం విపరీతంగా ప్రయత్నం చేసింది. కానీ విద్యార్థినిలు వారిని లెక్కచేయకుండా రోడ్లపైకి వచ్చి న్యాయం చేయాలి అంటూ గుంతెత్తి చాటారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలోని కమ్మదనం శివారులో నూర్ ఇంజనీరింగ్ కళాశాల భవనంలో నిర్వహిస్తున్న నాగర్ కర్నూల్ సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల విద్యాలయ ఆయా సంస్థల విద్యార్థినిలు వందలాదిగా గురుకులం నుండి పాదయాత్రగా నడుచుకుంటూ వచ్చి షాద్ నగర్ పట్టణంలోని బైపాస్ రహదారిపై కూర్చున్నారు. ముందు అక్రమాలు ఆపండి ఆ తర్వాత విద్యను అందించండి అంటూ ప్లే కార్డ్స్ లను విద్యార్థులు ప్రదర్శించారు. అదేవిధంగా లంచగొండితనాన్ని రూపుమాపాలి అంటూ ప్లే కార్డులపై రాశారు. ప్రిన్సిపల్ డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ రోడ్లపైకి దూసుకొరావడం అందరినీ ఆశ్చర్యపరిచింది. రోడ్డుపైకి దూసుకు వస్తున్న విద్యార్థులను చూసి వాహనదారులు కంగుతిన్నారు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉండడంతో సమాచారం అందుకున్న పోలీసులు కూడా సంఘటన స్థలానికి చేరుకొని వారిని ఆందోళన వినిపింపజేసే దిశగా ప్రయత్నాలు జరుపుతున్నారు అయితే విద్యార్థులు మాత్రం ససేమిరా వినడం లేదు..




## కాంగ్రెస్ సీనియర్ నాయకులతో ఇంటింటి ప్రచారం

**జూబ్లీహిల్స్ ( తెలుగు వెలుగు ప్రతినిధి ) నవంబర్ 2**





జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రచార జోరు రోజు రోజుకీ వేగం పెంచుతున్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి నవీన్ యాదవ్ ఈ రోజు ప్రముఖ సినీ నటుడు సుమన్..తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి..మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు.. రమ్య రావు లతో కలిసి వెంగల్ రావు నగర్ డివిజన్ యాదగిరి నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్ ప్రజలు మార్పు కోసం ఎదురుచూస్తున్నారు. అభివృద్ధి పనులు ఆగిపోయిన ఈ ప్రాంతంలో తిరిగి చైతన్యం తీసుకురావగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వమే. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ మళ్లీ అభివృద్ధి దిశగా సాగుతోంది. ఆ మార్పులో జూబ్లీహిల్స్ కూడా భాగస్వామ్యం అవుతుందని తెలిపారు.ప్రజలతో కలిసి మమేకమై వారి సమస్యలు తెలుసుకుంటూ, వాటి పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని నవీన్ యాదవ్ హామీ ఇచ్చారు..సుమన్, మనోహర్ రెడ్డి, మైనంపల్లి హనుమంతరావు లు మాట్లాడుతూ..నవీన్ యాదవ్ యువ నాయకుడు, ప్రజల మనసు గెలుచుకున్న నాయకుడు. ఆయన విజయం అనేది జూబ్లీహిల్స్ ప్రజల విజయం అవుతుందని పేర్కొన్నారు..ప్రచారంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కాంగ్రెస్ అభ్యర్థికి ఆత్మీయ స్వాగతం పలికారు..జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పతాకం ఎగరడం ఖాయం అన్న నమ్మకంతో నవీన్ యాదవ్ ప్రచారాన్ని మరింత వేగవంతం చేస్తున్నారు.

## పాఠశాలకు అనుకొని విద్యుత్ తీగలకు తగులుతున్న చెట్లు...

- ప్రమాదపుటంచున నాగార్జున విద్యాలయ హై స్కూల్ విద్యార్థులు...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్ మాధవరం కాలనీలో గల నాగార్జున విద్యాలయ హై స్కూల్ విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు. హై స్కూల్ కు అనుకొని విద్యుత్ తీగలకు తగులుతూ చెట్లు ఏపుగా పెరగడంతో పాఠశాల యాజమాన్యంతో పాటు విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ తీగల కు సమీపంలో గల చెట్లు పాఠశాల చుట్టూ పెరిగి కొమ్మలు పాఠశాలకు తగులుతుండడంతో విద్యుత్ ప్రమాదం సంభవిస్తుందేమోనని భయాందోళనలకు గురవుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా పలుచోట్ల విద్యుత్ ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. నాగార్జున విద్యాలయ హై స్కూల్ పాఠశాలకు అనుకొని నాలుగైదు చోట్ల పెద్ద పెద్ద కొమ్మలు తగులుతుండడం వల్ల ఏ సమయంలో ప్రమాదం జరుగుతుందోనని పాఠశాల యాజమాన్యం ఆందోళన చెందుతున్నారు. ఈ విషయమై స్థానిక మున్సిపల్ అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ వారు తమకు సంబంధం లేనట్టు పట్టించుకోవడంలేదని యాజమాన్యం వారు పేర్కొంటున్నారు. పాఠశాలలో మొదటి తరగతి విద్యార్థులు ఉండి పాఠశాల నడుస్తుండడంతో విద్యార్థుల తల్లిదండ్రులు కూడా భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాఠశాలపై పడిన చెట్ల కొమ్మలను తొలగించాలని పలువురు కోరుతున్నారు.

# మొంథా తుఫాన్ ప్రభావం వల్ల నష్టపోయిన పంటలకు కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగాన్ని ఆదుకోవాలి

» రైతు సంఘం రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్





**తెలుగు వెలుగువరంగల్ నవంబర్ 1**
తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తేదీ 29-10-2025 రోజున మో%శీ%థా తుఫాను వల్ల భారీ వర్షాలు పడి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాలలో వేసిన అన్ని పంటలు చేతికి రాకుండా పోయాయి..మో%శీ%థా తీవ్ర తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో అన్ని పంటలు నష్టపోయినందున తక్షణమే కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ లు రాష్ట్ర రైతాంగానికి నష్టపరిహారం అందించాలని తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. శనివారం వరంగల్ జిల్లా సంగెం మండలం పల్లార్ గుడ గ్రామంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నష్టపోయిన రైతుల వివిధ పంటలను పరిశీలించిన సందర్భంగా రైతులను ఉద్దేశించి సంఘ రాష్ట్ర కన్వీనర్ శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ప్రధానంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో తుఫాన్ 40 సెంటీమీటర్ల పైగా వర్షపాతం నమోదు అయింది ఈ కారణంగా వరి, పత్తి, మొక్కజొన్న, ఉద్యాన పంటలు అరటి తదితర అన్ని పంటలు పెద్ద ఎత్తున రైతాంగం నష్టపోవడం జరిగినది, కొట్టుకపోవడం, పంటలు నేలమట్టం కావడం వల్ల అన్ని పంటలు రైతుల చేతికి రాకుండా పోయాయన్నారు. రైతులు ఆరుగాలం కష్టం చేసి చివరి దశలో పంట చేతికి వస్తుందన్న ఆశతో ఉన్న రైతులు భారీ తుఫాను వల్ల లక్షలాది ఎకరాలలో తీవ్రంగా పంటలు నష్టపోవడం వల్ల రైతాంగం దిక్కుతోచని విధంగా ఆందోళన చెందుతున్నారు. రాష్ట్రంలో వరి పంట కోతలు నెలరోజుల నుండి ప్రారంభం అయ్యాయి కానీ కొనుగోలు కేంద్రాలు పేరుకే ప్రారంభోత్సవాలు చేసి ధాన్యాన్ని కొనకుండా తేమ, తాలు సమస్యలతో కొనుగోలు చేయకుండా ఉన్నందున అకస్మాత్తుగా తీవ్ర తుఫాన్ రావడం వల్ల కల్లాలలో ఉన్న వరి ధాన్యం నాని పోవడం, మొలకలు రావడం ,ధాన్యం నీటి పాలు అయ్యింది. సకాలంలో వరిని ప్రభుత్వం కొనుగోలు చేసి ఉంటే వరి రైతులకు అంత నష్టం జరిగేది కాదు ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వరి, మొక్కజొన్నలు రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని , కోయని వరి భారీ వర్షంతో నేలమట్టం అయ్యాయి ఈ తుఫాన్ తో రైతాంగానికి అన్ని పంటల కు నష్టం జరిగిందని అన్నారు.
రైతులకు తక్షణమే ఈ కింది విధంగా ప్రభుత్వాలు సహాయం అందించాలన్నారు. 1)వరి పంట కల్లాలలో, కొనుగోలు కేంద్రాలలో తడిసిపోయిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలి, 2) వాణిజ్య పంటల పత్తి, మిర్చి, పసుపు మరియు ఇతర పంటలకు ఎకరాకు రూ. 50,000 నష్టపరిహారం, అరటి కి 1లక్ష రూపాయలు అందించాలి,
3) వరి, మొక్కలకు ఎకరాకు రూ. 30000 రూపాయలు నష్టపరిహారం అందించాలి, 4) ఇండ్లు కూలిపోయిన రైతాంగానికి ఇందిరమ్మ పథకంలో తక్షణమే ఇండ్లను నిర్మించి ఇవ్వాలి.5) తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేయాలి,6) తుఫాను వల్ల చనిపోయిన రైతు కుటుంబానికి 25 లక్షల, ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు. పైన తెలిపిన డిమాండ్లను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ ప్రధాన కార్యదర్శి ఓదెల రాజయ్య తెలంగాణ రాష్ట్ర లోక్ దళ్ ఆర్డిఎల్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నేతి వెంకన్న అరుణోదయ రాష్ట్ర కమిటీ సభ్యురాలు నేతి లలిత తెలంగాణ రైతు సంగం కోశాధికారి, సిరుల రవీందర్, మోకిడే పీరయ్య , రైతులు ఆంగోత్ వీరన్న అమర్ సింగ్ దేవి సింగ్ ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# బోడగుట్టలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాల ధారణ

**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 2**
హనుమకొండ జిల్లా కాజీపేట మండలంలోని 47వ డివిజన్ పరిధిలో బోడగుట్ట మాల కుల సంఘం అధ్యక్షులు రామిళ్ళ శేఖర్ బాబు ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మాలదరణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అంబేద్కర్ విగ్రహ స్థాపకులు గూడెం కుమారస్వామి, బండి యాదగిరి, దాగిళ్ళ కుమార్, కొంగరి శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాల కులస్తుడు అంబేద్కర్ ఇష్టు సామాజికవేత్త మాలక్పుర సంఘ నాయకులు రామిళ్ళ శేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాణ అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలు లేని ఊరు అంటూ ఏదీ లేదు కానీ జయంతి వర్ధంతి లలో మాత్రమే అంబేద్కరిస్టులు గాని రాజకీయ నాయకులు గాని అభిమానులే గాని పరుగు పరుగున వచ్చి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఫోటోలు దిగి దిగుతుంటారు. అలా కాకుండా అంబేద్కర్ భావాలను భావితరాలకు ఉపయోగపడేందుకు కులమత ప్రాంతాలకు అతీతంగా ప్రతినెల మొదటి ఆదివారం రోజున అంబేద్కర్



విగ్రహాన్ని కడిగి పూలమాలలు వేసి అంబేద్కర్ ఆలోచన విధానాలను స్మరించుకొనడానికి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టడం జరిగింది అని అన్నారు. అనంతరం మంచాల స్వప్న మాట్లాడుతూ ప్రతి నెలలో వచ్చే మొదటి ఆదివారం రోజున అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసే కార్యక్రమం అనేది చాలా మంచి కార్యక్రమం ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, బలహీన వర్గాల ప్రజలకు ముఖ్యంగా మహిళలకు రాజ్యాంగంలో కల్పించిన హక్కులపై కులం కుశంగా చర్చించుకోవడం జరిగింది. బడుగు బలహీన వర్గాలపై జరుగుతున్న దాడులను భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను హరిస్తున్న కాలరాస్తున్న రాజకీయ పార్టీలను మరియు రాజ్యాంగబద్ధ వ్యవస్థను తప్పుపడుతూ తీవ్రంగా ఖండిస్తూ ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తలు డాక్టర్ పుచ్చల లక్ష్మీనారాయణ, కొరివి అనిల్ కుమార్, అంకేశ్వర రామచంద్రరావు, మగ్గిడి యాదగిరి, రామిల్ల విజయ, గుండాల సదానందం, సుధమల్ల ఏలేశ్వర్ రావు, మేకమల్ల శివకృష్ణ, గూడెం రాజేష్, మేకమల్ల రోహిత్ కుమార్, నేరటి రాజేష్, గూడపు శేఖర్, కొంగరి పృధ్వి, రాజశేఖర్, మగ్గిడి సుహాసిని, బైరం వసంత, రామిల్ల రాగిణి, దంతమల్ల ఉమాదేవి, నాతి ప్రియాంక, గూడెం సరోజన, సింగర్ పుష్పలీల, ఓరుగంటి రాణి తదితరులు పాల్గొన్నారు

## జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న కార్పొరేటర్ విజయ శ్రీ -సయ్యద్ రజాలి



**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 2**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా.., వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పిలుపుమేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ మద్దతుగా.. రాష్ట్ర గ్రంథాలయ చైర్మన్ డాక్టర్ రియాజ్ తో కలిసి 63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ – సయ్యద్ రజాలి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దుకాణ దారుల్ని నేరుగా కలిసి, కాంగ్రెస్ పార్టీ గెలుపు ఆవశ్యతను వివరిస్తూ.. ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వివిధ డివిజన్ లోని కాలనీలో ఇంటింటి ప్రచారం కూడా నిర్వహించారు. కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కరపత్రాలు పంచుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను వివరిస్తూ.. ప్రచారంలో ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో 47 వ డివిజన్ అధ్యక్షులు అజ్గర్, రాష్ట్ర, జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు

» తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి




**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 2**
జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మద్దతు ప్రకటించినట్లు జేఏసీ చైర్మన్ సుల్తాన్ యాదగిరి తెలిపారు. ఈ మేరకు ఉద్యమకారుల జేఏసీ చీఫ్ అడ్వయిజర్, ఎమ్మెల్సీ ఎం. కోదండరామ్ కు ఉద్యమకారుల జేఏసీ ప్రతినిధులు ఆదివారం లేఖను అందజేశారు. ఈ సందర్భంగా సుల్తాన్ యాదగిరి మాట్లాడుతూ.. ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించాలని పిలుపునిచ్చారు. మతవాద బీజేపీ, దోపిడీదారు బీఆర్ఎస్ లను ఓడించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, రూ.25వేల పెన్షన్ ఇస్తామన్న వాగ్దానాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నిలబెట్టుకుంటుందన్న ఆశాభావం ఆయన వ్యక్తం చేశారు. ఉద్యమకారులకు, కళాకారులకు, అమరులైన కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కోతి మాధవి రెడ్డి, భోగి పద్మ, గుండమళ్ల శ్రీనివాస్, అనుముల రవీందర్, మోత్కూరు మల్లేష్, షేక్ ఫక్రుద్దీన్, గండమళ్ల శ్రీనివాస్, లింగంపల్లి మురళి, డి. వెంకటలక్ష్మి, గంధమాల యాదగిరి, చిలుక శారద, కాలంగి లలిత, పి.జయక్రిష్ణ, గంగిరాజు తదితరులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కే ఆర్ నాగరాజు

» బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్
» గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ పార్టీ
» ఓటమి తప్పదని తెలిసే.. కాంగ్రెస్ పార్టీ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం
» జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ఇంటింటి ప్రచారం చేపట్టిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 2**
జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆదివారం వెంగళరావు నగర్ 99వ డివిజన్ పరిధిలోని 211, 212, 213, 214, 215, 216 బూతుల పరిధిలో స్థానిక ఇంటింటి ప్రచారం కార్యక్రమం నిర్వహించారు. తొలుత బూత్ కన్వీనర్లతో సమావేశం నిర్వహించి “రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి వర్గానికి న్యాయం చేస్తూ, గృహలక్ష్మి, రైతు భరోసా, ఉచిత బస్సు ప్రయాణం మరియు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమంలో ఇంటింటికి వెళ్తున్న ఎమ్మెల్యే నాగరాజుని ప్రజలు సాధారణంగా ఆహ్వానించి శాలువాతో సత్కరిస్తూ వారి సమస్యలను తెలుసుకుంటూ ప్రధానంగా కాలనీలో నీటి, విద్యుత్ వైర్ల సమస్యలు ఉన్నాయి అని నా దృష్టికి వచ్చిందని అభ్యర్థి గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలియజేస్తూ ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతి గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. జూబ్లీహిల్స్ ప్రజల ఆత్మవిశ్వాసం కాంగ్రెస్ పక్షాన స్పష్టంగా కనిపిస్తోంది. గత ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు బీఆర్ఎస్ తెర వెనుక పనిచేసింది. ఈ సారి కూడా బీజేపీకి లాభం చేకూర్చేందుకు ఇరు పార్టీలు కలిసి కాంగ్రెస్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కానీ ప్రజలు ఈసారి ఆ మాయమాటలకు లోబడరు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ కే ప్రజల మద్దతు బీజేపీని గెలిపించేందుకు తహతహలాడుతున్న బీఆర్ఎస్ గత ఎంపీ ఎన్నికల్లో బీజేపీని గెలిపించేందుకు పనిచేసిన బీఆర్ఎస్ ఓటమి తప్పదని తెలిసే.. కాంగ్రెస్ పై ఇరు పార్టీల తప్పుడు ప్రచారం. ఈ రెండు పార్టీల పట్ల జూబ్లీహిల్స్ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ నవంబర్ 11వ తేదీన జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గారికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే నాగరాజు జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఇన్చార్జులు, కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల పక్షాన మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాలకు వైయస్ జగన్ పర్యటన - వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రకటన

**మచిలీపట్నం, నవంబర్ 2 తెలుగు వెలుగు :**
మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఈనెల 4న మొంథా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. తుపాను కారణంగా దెబ్బతిన్న పంటలను పరిశీలించి, బాధిత రైతులను పరామర్శించనున్నట్లు పార్టీ నేతలు పేర్ని నాని, ఎమ్మెల్సీ తలశిల రఘురాం ప్రకటించారు.



జగన్ పర్యటన కృష్ణా జిల్లా పరిధిలోని పెనమలూరు, పామర్రు, పెడన, మచిలీపట్నం నియోజకవర్గాల్లో కొనసాగుతుంది. పెడన, మచిలీపట్నాల్లో రైతులను ప్రత్యక్షంగా కలసి వారి సమస్యలను తెలుసుకోనున్నారు. తుపాను ధాటికి తీవ్రంగా నష్టపోయిన రైతులకు ధైర్యం చెప్పడమే ఈ పర్యటన ఉద్దేశమని వైయస్సార్ సీపీ నాయకులు తెలిపారు.
ఇటీవల మొంథా తుపాను కారణంగా రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో పంటలు భారీగా దెబ్బతిన్నాయి. కానీ చంద్రబాబు ప్రభుత్వం ఇప్పటివరకు రైతులను ఆదుకునే స్పష్టమైన చర్యలు తీసుకోలేదని వారు ఆరోపించారు. ఉచిత పంట బీమా రద్దు చేయడం, ఆర్బీకేలను నిర్వీర్యం చేయడం, ఈ-క్రాప్ విధానాన్ని నిలిపివేయడం వంటి చర్యలతో ప్రభుత్వం రైతులకు పెద్ద దెబ్బ కొట్టిందని విమర్శించారు.
రైతులు వరుస తుపాన్లతో తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నా ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయం అందలేదని, దాదాపు రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ ఇంకా పెండింగ్‌లో ఉందని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో రైతుల తరఫున వారి గొంతు వినిపించేందుకు, ప్రభుత్వాన్ని స్పందింపజేసేందుకు వైయస్ జగన్ పర్యటన చేపడుతున్నారని తెలిపారు.

# నష్టపోయిన పంటల వివరాలను త్వరగా అంచనా చేసి నివేదికను అందజేయాలి

» వరద ముంపుతో వంగపహాడ్ పరిధిలో దెబ్బతిన్న వరి పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్
» హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**తెలుగు వెలుగుచీఫ్ బ్యూరో, నవంబర్ 2**
మొంథా తుఫాను వల్ల భారీ వరదల కారణంగా నష్టపోయిన పంటల వివరాల అంచనాను వ్యవసాయ అధికారులు త్వరగా పూర్తి చేసి నివేదికను అందజేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ఆ శాఖ అధికారులను ఆదేశించారు. ఆదివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో వరదలతో నష్టం జరిగిన వరి పంట పొలాలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. వరద ముంపు ప్రభావంతో ఏయే పంటలకు ఎంతెంత నష్టం జరిగిందనే వివరాలను వ్యవసాయ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వంగపహాడ్ రెవెన్యూ గ్రామ పరిధిలో పంటలు నష్టపోయి పొలాల వద్ద ఉన్న వంగపహాడ్, బైరాన్ పల్లి గ్రామాలకు చెందిన పలువురు రైతులతో కలెక్టర్ మాట్లాడి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకుని పంటలు నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని, అధైర్య పడొద్దన్నారు. పంటలకు జరిగిన నష్టం వివరాల నివేదికను త్వరలోనే ప్రభుత్వానికి నివేదించి పరిహారం అందే విధంగా చర్యలు చేపడతామన్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులతో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ వరద ముంపుతో పంటలు నష్టపోయిన రైతుల వివరాలను సర్వే నెంబర్ల ప్రకారం అంచనా వేసి నివేదికను త్వరగా అందజేయాలన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లి నష్టపోయిన పంటల వివరాలను అంచనా వేసి నివేదిక ఇవ్వాలన్నారు. బైరాన్ పల్లి – వంగపహాడ్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు వరద ధాటికి దెబ్బతినగా జిల్లా కలెక్టర్ పరిశీలించి త్వరగా మరమ్మతులు పూర్తిచేసి రాకపోకలు పునరుద్ధరించాలని పంచాయతీరాజ్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఏడిఏ ఆదిరెడ్డి, ఏవో అనురాధ, ఏఈఓ అనూష, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ లో ఉచిత డయాబెటిక్ యోగా శిబిరం ప్రారంభం.






**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2**
లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320G, కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ , పతాంజలి యోగా సమితి సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ అవగాహన నెల సందర్భంగా ఉచిత యోగా శిబిరం కరీంనగర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని ఆస్ట్రా కన్వెన్షన్ హాల్‌లో ప్రారంభమైంది.ఈ యోగా తరగతులు నవంబర్ 2 నుండి 15 వరకు ప్రతిరోజు ఉదయం 6.00 నుండి 7.30 గంటల వరకు నిర్వహించబడతాయి. ఈ శిబిరంలో డయాబెటిస్ నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణ మరియు మానసిక ప్రశాంతత పై ప్రత్యేక దృష్టి సారించబడింది.ఈ సందర్భంగా అదనపు ఎస్పీ భీమ్ రావు మాట్లాడుతూ, అందరు పోలీస్ సిబ్బంది తమ కుటుంబ సభ్యులతో కలిసి ఈ 14 రోజుల యోగా తరగతుల్లో పాల్గొనాలని, ఇది ఆరోగ్యకరమైన , ఒత్తిడి లేని జీవితానికి ఎంతో ఉపయోగకరమని సూచించారు.జిల్లా గవర్నర్ లయన్ ఎస్. కొదండరాం మాట్లాడుతూ, లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ప్రపంచవ్యాప్తంగా విజన్, హంగర్, డయాబెటిస్, చైల్డ్‌హుడ్ కాన్సర్, పర్యావరణ పరిరక్షణ, యువజన సేవ, మానవతా సేవలు , విపత్తు సహాయక కార్యక్రమాలు వంటి గ్లోబల్ కారణాలను సేవా దృక్పథంతో చేపడుతున్నట్లు తెలిపారు.ఈ నెలలో డయాబెటిస్ అవగాహన కార్యక్రమాలు , ఉచిత వైద్య పరీక్షా శిబిరాలు లయన్స్ డయాగ్నస్టిక్ , సీటీ స్కాన్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్నాయని, అన్ని పరీక్షలు చాలా తక్కువ ధరలకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.యోగా ద్వారా డయాబెటిస్ నియంత్రణలో వ్యాయామం, ఆహార నియంత్రణ, జీవనశైలి మార్పులు ఎంతో ముఖ్యమని అన్నారు.
ఈ కార్యక్రమంలో ప్రతి రోజు లయన్ సింగంరాజు ఆధ్వర్యంలో మెడిటేషన్ తరగతులు కూడ నిర్వహిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో లయన్ హెచ్. రాజిరెడ్డి , పి డి జి లయన్ కొండ వేను మూర్తి, సమన్వయకర్తలు లయన్ వి. రాధాకృష్ణరెడ్డి, ఇ. రమేశ్, మాస్టర్ ముత్యాల రమేశ్, రాజేందర్ , వివిధ క్లబ్ సభ్యులు , పోలీస్ సిబ్బంది కలిపి 100 మందికి పైగా పాల్గొన్నారు.ఈ 14 రోజులు నగర ప్రజలందరు పాల్గొని యోగా , ఆరోగ్యం పై అవగాహన పెంచుకుని అదోళన లేని జీతాన్ని సాగించాలని నిర్వాహకులు తెలిపారు.

# కరీంనగర్ లో షోరూమ్‌ను ప్రారంభించిన కిస్నా





**తెలుగు వెలుగు ప్రతినిధి కరీంనగర్ నవంబర్ 2**
తెలంగాణలో 5వ ప్రత్యేక షోరూమ్‌ను కరీంనగర్ గౌరీశెట్టి కాంప్లెక్స్‌లో ఘనంగా ప్రారంభించినట్లు కిస్నా డైమండ్ అండ్ గోల్డ్ జ్యువెలరీ వెల్లడించింది. ఈ ప్రారంభోత్సవానికి హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు , మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా హాజరయ్యారు.
ఈ ప్రారంభోత్సవాన్ని వేడుక జరుపుకోవడానికి వజ్రాల ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 75% వరకు తగ్గింపు , బంగారు ఆభరణాల మేకింగ్ ఛార్జీలపై 25% వరకు తగ్గింపును కిస్నా అందిస్తోంది. ఐసిఐసిఐ బ్యాంక్ క్రెడిట్, డెబిట్ కార్డులపై అదనంగా 5% తక్షణ తగ్గింపును అందిస్తోంది. కిస్నా ప్రత్యేక షాప్ , విన్ ప్రచారాన్ని కూడా నిర్వహిస్తోంది. ఇక్కడ వినియోగదారులు వజ్రాలు , బంగారు ఆభరణాల కొనుగోలుపై 1000కు పైగా స్కూటర్లు , 200 కు పైగా కార్లను గెలుచుకునే అవకాశం ఉంది.
హరి కృష్ణ గ్రూప్ వ్యవస్థాపకుడు , మేనేజింగ్ డైరెక్టర్ ఘనశ్యామ్ ధోలాకియా మాట్లాడుతూ తెలంగాణ మాకు బలమైన అభివృద్ధి చెందుతున్న మార్కెట్ అనీ,రాష్ట్రంలో 5వ ప్రత్యేక షోరూమ్‌తో, కిస్నా తమ లక్ష్య కేంద్రీకృత రిటైల్ విస్తరణ వ్యూహాన్ని కొనసాగిస్తోందనీ ,భారతదేశ వ్యాప్తంగా ప్రతి కీలక ప్రాంతంలో తమ కార్యకలపాల ఉనికిని నిర్ధారిస్తుంది. భారతదేశంలోని ప్రతి మహిళకు వజ్రాభరణాలను అందుబాటులోకి తీసుకురావడానికి , కోరదగినదిగా చేయడానికి మేము మా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నందున ఇది మా లక్ష్యమైన 'హర్ ఘర్ కిస్నా'కి మమ్మల్ని మరింత దగ్గర చేస్తుంది.అని అన్నారు.
కిస్నా డైమండ్ ,గోల్డ్ జ్యువెలరీ సీఈఓ పరాగ్ షా మాట్లాడుతూ కిస్నా యొక్క పరిధిని కరీంనగర్‌కు విస్తరించడానికి మేము సంతోషిస్తున్నామనీ ,ప్రత్యేక సందర్భాలలో మాత్రమే కాదు, ప్రతి రోజు, ప్రతి మహిళ ప్రయాణంలో వజ్రాల ఆభరణాలను ఒక భాగంగా చేయడమే మా లక్ష్యం" అని అన్నారు.
కిస్నా యొక్క ప్రత్యేక బ్రాండ్ అవుట్‌లెట్ భాగస్వాములు , సాయి వరుణ్ గౌరిశెట్టి ,సాయి కృష్ణ నార్లా మాట్లాడుతూ "కిస్నా యొక్క విశ్వసనీయ పనితనం , సొగసైన కలెక్షన్ లను కరీంనగర్‌కు తీసుకురావడానికి మేము సంతోషిస్తున్నాము అనీ ,కిస్నా వంటి బ్రాండ్‌తో భాగస్వామ్యం చేసుకోవడం వల్ల నగరంలోని మా కస్టమర్లకు షాపింగ్ అనుభవాన్ని పునర్నిర్వచించగలము అని అన్నారు.
సమాజానికి తిరిగి ఇవ్వడంలో కిస్నా నిబద్ధతకు అనుగుణంగా, బ్రాండ్ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించి, నిరుపేదలకు ఆహార పంపిణీ,మొక్కలు నాటే కార్యక్రమంను కూడా నిర్వహించిందనీ తెలిపారు.

# గెలాక్సీ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు తైక్వాండో బెల్టుల ప్రదానం, డైరెక్టర్, కరస్పాండెంట్ శ్రీమతి ప్రమీల శంకర్ రెడ్డి చేతుల మీదుగా బెల్టుల ప్రదానం





**తెలుగు వెలుగు దిన పత్రిక మల్కాజిగిరి మండల ప్రతినిధి**
కౌకూర్ రణవీర్ అండ్ శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియోలో తైక్వాండో బెల్ట్ వేడుక కౌకూర్ పరిధిలోని రణవీర్ అండ్ శ్రేయస్ స్పోర్ట్స్ స్టూడియోలో మాస్టర్ రమేష్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తైక్వాండో అకాడమీ విద్యార్థులకు బెల్ట్ ప్రదానోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గెలాక్సీ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ & కరస్పాండెంట్ శ్రీమతి ప్రమీల శంకర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన తైక్వాండో విన్యాసాల కార్యక్రమం హాజరైన అందరినీ విశేషంగా ఆకట్టుకుంది.
ముఖ్య అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులను ప్రదానం చేశారు.ఎల్లో బెల్టులు అందుకున్న విద్యార్థులు:మరుషిక, ఫాల్వి, తేజేష్ సాయి, అనిరుధ్, ప్రణవి, ఝాన్విక శ్రీ, లోకాన్ష. గ్రీన్ బెల్టులు అందుకున్న విద్యార్థులు:జైకర్, రిత్విక్, మోక్షిత్.
ముఖ్య అతిథులు డైరెక్టర్ & కరస్పాండెంట్ శ్రీమతి ప్రమీల శంకర్ రెడ్డి మాట్లాడుతూ... చదువుతో పాటు తైక్వాండో వంటి క్రీడలు నేర్చుకోవడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, శారీరక దారుఢ్యం, క్రమశిక్షణ పెరుగుతాయని తెలిపారు. విద్యార్థులు భవిష్యత్తులోనూ క్రీడల్లోనూ, విద్యా రంగంలోనూ మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.
ఇప్పుడున్న సమాజంలో ప్రతి ఒక్కరు ఆత్మరక్షణ నేర్చుకోవాలని, ముక్యంగా ఆడపిల్లలు నేర్చుకోవాలని అన్నారు.మాస్టర్ రమేష్ అందించిన శిక్షణను వారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు తైక్వాండో అకాడమీ సభ్యులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూతల శ్రీనివాస్ సన్మానించి బీజేపీ నాయకులు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 2**
హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా ఎన్నికైన నూతన శ్రీనివాస్ (అడ్వకేట్) ని జమ్మికుంట లోని అతని స్వగృహంలో బిజెపి నాయకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు, జమ్మికుంట మున్సిపల్ మాజీ చైర్మన్ శీలం శ్రీనివాస్, జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు జీడి మల్లేష్ మాట్లాడుతూ నుతాల శ్రీనివాస్ న్యాయ వృత్తిలో తనను నమ్ముకొని న్యాయం కోసం వచ్చే పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా న్యాయం వైపు కొట్లాడుతాడనే మంచి పేరున్న వ్యక్తి శ్రీనివాస్ అని బీజేపీ నాయకులు కొనియాడారు. చదువుకునే రోజుల్లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) లో వివిధ బాధ్యతలల్లో పనిచేసి విద్యార్థుల సమస్యల కోసం ఉద్యమించాడని,బీజేపీలో కూడా అనేక బాధ్యతలు నిర్వర్తించి పార్టీ పటిష్టతకు కృషి చేశాడని బిజెపి నాయకులు కితాబిచ్చారు. 2021లో జరిగిన హుజురాబాద్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వ నిరంకుశానికి వ్యతిరేకంగా ఈటల రాజేందర్ కి అండగా నిలబడ్డాడని,అనాడు బిఆర్ఎస్ ప్రభుత్వం అతనిపై అక్రమంగా కేసులు పెట్టినా కూడా భయపడకుండా న్యాయం వైపు నిలబడి బీజేపీ గెలుపు కోసం కృషి చేసిన వ్యక్తి నుతాల శ్రీనివాస్ అని గుర్తు చేశారు. జమ్మికుంట పట్టణంలో కూడా నూతన కోర్టు ఆవశ్యకత ఉందని, అతని నాయకత్వంలో అది కూడా నెరవేరుతుందననే ఆశాభావాన్ని బీజేపీ నాయకులు వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు జమ్మికుంట పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్ జమ్మికుంట పట్టణ బిజెపి మాజీ అధ్యక్షుడు మల్లేష్ జీడి,బీజేపీ నాయకులు కోరే రవీందర్,కొమ్ము అశోక్,మేక సుధాకర్ రెడ్డి,గండికోట సమ్మయ్య, తూడి రవిచందర్ రెడ్డి,మోడెమ్ రాజు,బల్సుకూరి రాజేష్,కొండ్లే నగేష్ మురికి మహేష్,పొడిటి అనిల్,ఒద్దారపు ప్రవీణ్,ముకుంద సుధాకర్, కొండపర్తి ప్రవీణ్,నాగపురి విజయ్, అప్పాల రవీందర్,మిల్కురి రాజు,కొహెడ నగేష్,పెండ్లి వెంకటేష్ సుమన్, నాగపూరి సారంగం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్టీయూ మండల నూతన కమిటీ.

**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 2**
ఎస్టీయూ మండల నూతన కమిటీ శనివారం ఇల్లందకుంట మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నికైంది. మండల అధ్యక్షురాలుగా ఏ. రామలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా బి. రవీంద్ర నాయక్, కోశాధికారిగా కే .అనిల్, జిల్లా కౌన్సిలర్ గా సాన .కిషన్ ,మండల కమిటీ లో రాధిక, కే. సంతోష్, శ్రుతకీర్తి, ఆనందం, అపర్ణ, శ్రీ కల్యాణి ఎన్నికయ్యారు. ఇట్టి ఎన్నికల ప్రక్రియను ఎన్నికల అధికారిగా యం డి. రజాక్ పాషా, ఎన్నికల పరిశీలకులుగా పురుషోత్తం మూర్తి నిర్వహించారు.ప్రమాణ స్వీకారం అనంతరం మండలంలోని ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యల పట్ల పరిష్కారానికి కృషి చేస్తామని, జిల్లా శాఖకు తోడ్పాటుగా ఉంటామని, రాష్ట్ర సంఘం నిర్వహించే అన్ని కార్యక్రమాలలో ఇల్లందకుంట మండల శాఖ క్రియాశీలకంగా వ్యవహరిస్తుందని మండల కమిటీ తెలిపింది.

# నూతన వస్త్ర పుష్ప అలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఇంగిలే రామారావు

**తెలుగు వెలుగు ప్రతినిధి ఇల్లందకుంట నవంబర్ 2**



ఇల్లందకుంట మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కోడం రజిత శ్రీనివాస్ కుమార్తె నూతన వస్త్ర పుష్పలంకరణ కార్యక్రమానికి హాజరై ఆశీర్వదించిన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవస్థానం చైర్మెన్ ఇంగిలే రామారావు ఈ కార్యక్రమం లో ధర్మకర్తలు గోడిశాల పరమేష్, సింగిరెడ్డి గోపాల్ రెడ్డి, మూడేత్తుల మల్లేష్ మార్కెట్ డైరెక్టర్ ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానోపాధ్యాయురాలు కోలే సరోజిని-సబ్బనిశివాజీ ఉద్యోగ విరమణ.

**తెలుగు వెలుగు ప్రతినిధి, హుజురాబాద్ నవంబర్ 02,**
ఆదివారంరోజు ప్రధానోపాధ్యాయురాలు కోలే సరోజిని సబ్బనిశివాజీ ఉద్యోగ విరమణ అభినందన సన్మాన సభ హుజురాబాద్ సిటీ సెంట్రల్ ఫంక్షన్ హాల్ లో చాలా ఘనంగా ఈ వేడుకలు జరిగాయి. అలాగే వారికి బొకేతో శాలువాతో ఘనంగా సన్మానించి పదవి విరమణ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి చిలుకమారి శ్రీనివాస్, కె.ఆర్ బిక్షపతి మంద హుజురాబాద్ 25వ వార్డు కాంగ్రెస్ నాయకులు, సీనియర్ రిపోర్టర్ సూర్య పేపర్ ఆర్ సి ఇంచార్జ్ కిరణ్ కుమార్, ఎర్రోళ్ల సదానందం తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రతి ఫలాపేక్ష లేకుండా కర్మలు ఆచరించాలి

**– విభిషణ్ ప్రభుజీ**



**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 2:**
ప్రతిఫలాపేక్షతో చేసే కర్మ నిష్కామ కర్మ కన్నా హీనమైనదని సంగారెడ్డి జిల్లా కంది హరేకృష్ణ టెంపుల్ బాధ్యులు విభిషణ్ ప్రభుజీ హితవు పలికారు. ఫలితం ఆశించి కర్మలు చేసేవారు అల్పులుగా పేర్కొంటూ సామ బుద్ధిని ఆశ్రయించి కర్మలను కొనసాగించాలని సూచించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం స్థానిక హనుమాన్ మందిరం ప్రాంగణంలో 179 వ నగర సంకీర్తన అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సత్సంగ ప్రవచన కార్యక్రమం లో పాల్గొని ఆయన హితోపదేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన తన ప్రవచనాన్ని కొనసాగిస్తూ మనిషి తన విద్యుక్త ధర్మాన్ని పాటిస్తూ ధర్మ బద్ధంగా చేసే క్రియలను సత్కర్మలుగా అభివర్ణించారు. భగవంతుడిని ఏది కోరినప్పటికిని నీకు ఏది అవసరమో అది మాత్రమే అనుగ్రహిస్తాడని, అయితే ఇహ పర సుఖాలను త్యజించి సర్వం శ్రీకృష్ణుడికి అర్పించడం ద్వారా భగవద్ ప్రాప్తి లభిస్తుందని చెప్పుకొచ్చారు. సర్వ మానవాళిని ఏకతాటిపై నడిపిస్తున్న సర్వేశ్వరుడికి ఎవరికి ఏది అవసరమో తెలియకుండా ఉంటుందా? అని ఆయన ప్రశ్నించారు. జీవన్మరణ సమస్యలకు హరి నామ సంకీర్తన చేయడం ఉత్తమమైన మార్గమని చెబుతూ ప్రతి నిత్యం హరేకృష్ణ మహా మంత్రాన్ని జపించాలని కోరారు. అంతకుముందు నగర సంకీర్తన బృందం రసరమ్యమైన కీర్తనలతో అహుతులను అలరించారు. ఈ క్రమంలో గత 27 రోజులుగా కొనసాగుతూ వస్తున్న తులసి హారతి, దామోదర దీపారాధన విశిష్టతలను వివరిస్తూ కార్తీక మాసంలో చేసే దీపారాధన వల్ల ఒనగూరే ప్రయోజనాలను వివరించారు. ఇదిలా ఉండగా జహీరాబాద్ మండలం హుగ్గెల్లి గ్రామంలోనూ 144 వ పల్లె సంకీర్తన వైభవంగా సాగింది. గ్రామస్థులంతా ఉదయమే గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడికి చేరుకొని హరేకృష్ణ మహామంత్ర జపం, ప్రభుపాదుల వారి ప్రార్థన, శ్రీ కృష్ణ కీర్తనలతో శోభాయాత్ర నిర్వహించి పల్లె వాతావరణం అంతా ఆధ్యాత్మిక శోభతో రంగరించి వేశారు. చిన్నారుల భక్తి రస నృత్యాలు అబ్బురపరిచాయి.

# ఈ నెల 3న శ్రీరుక్మిణి పాండురంగస్వామి రథోత్సవం

**జహీరాబాద్, తెలుగు వెలుగు ప్రతినిధి నవంబర్ 2:**
ఈ నెల 3 వ తేదీన సోమవారం నాడు కార్తీక ఏకాదశి, ద్వాదశిలను పురస్కరించుకొని శ్రీరుక్మిణి పాండురంగస్వామి రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆర్య వైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రథోత్సవ శోభాయాత్ర సాయంత్రం 6గంటలకు పట్టణం లోని శ్రీరుక్మిణి పాండురంగ సహిత ఉమామహేశ్వర మందిరం నుండి ప్రారంభమై భవాని మందిరానికి చేరుకుంటుందని ఆయన వివరించారు. జహీరాబాద్ హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో సంకీర్తన కార్యక్రమం, కీర్తనలతో రథోత్సవ శోభాయాత్ర కొనసాగుతుందని ఆయన వెల్లడించారు.




అంతకుముందు ఉదయం 9 గంటలకు గోపాలకాడ పల్లకి సేవ, 11-55 గంటలకు మహా హారతి తదుపరి అన్నప్రసాద వితరణ కూడా ఉంటుందని పేర్కొన్నారు. రసరమ్య భరితంగా, ఆధ్యాత్మిక శోభతో జరిగే ఈ వేడుకలకు భక్తులు సంప్రదాయ వస్త్రధారణ తో రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# టిజిపిఏ రాష్ట్ర నాయకులు దార మధును అడ్డుకున్న ప్రిన్సిపాల్...!

- విద్యార్థుల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ ను సస్పెండ్ చేయాలి..
- గురుకులాల అధికారులకు సమస్యలపై ఫిర్యాదు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట :నవంబర్ 2**
పిల్లల సమస్యలను తెలుసుకోవడానికి తెలంగాణ సాంఘిక సంక్షేమ జమ్మికుంట బాలురు గురుకుల పాఠశాల కళాశాల కు ఆదివారం రోజున తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర నాయకులు దార మధు వెళ్ళుతే ప్రిన్సిపాల్ లచ్చయ్య చరవాణి ద్వారా
గురుకుల పాఠశాల లోపలికి రాకుండా గేటు వద్దనే ఆపివేయడం జరిగినది. గురుకులాల విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం గత పది సవత్సరాలుగా నిరంతరం రాష్ట్ర వ్యాప్తంగా పోరాడుతున్న దార మధును గేటు వద్దనే ఆపడం చాలా దారుణం అని పేరెంట్స్ ఖండిస్తున్నారు. ఆ స్థాయిలో ఉన్న నాయకున్ని ప్రిన్సిపాల్ అహంకార పూరితంగా లోపలికి రానియ్యకపోవడం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. వెంటనే ఆయన ఈ విషయంపై రాష్ట్ర గురుకులాల అధికారులకు చరవాణి ద్వారా తెలియజేయడం జరిగినది. మెంతా తుఫాన్ కారణంగా భారీ వర్షాలు పడ్డందున ఒక విద్యార్థికి కరెంట్ షాక్ తగిలిందని తనకు తెలిసి ఆయన వెంటనే స్పందించి జమ్మికుంట గురుకులం సందర్శనలకు వెళ్లడం జరిగినది. ఆ క్రమంలో ప్రిన్సిపాల్ నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు సమాచారం. ఏదేమైనా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న ప్రిన్సిపాల్ పై, అధికారులు వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని, టి జి పి ఏ రాష్ట్ర నాయకులు దార మధు అలాగే పేరెంట్స్ రాష్ట్ర ప్రభుత్వాన్ని అలాగే గురుకులాల కార్యదర్శి కృష్ణ ఆదిత్యను కోరుచున్నారు.

# కళాకారుల రాష్ట్ర కన్వీనర్ కుమార్తె వివాహానికి హాజరైన ప్రముఖులు





- నూతన జంటకు ఆశీర్వాదం..

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ పట్టణానికి చెందిన తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ యెల్ల పోశెట్టి- సరిత మూడవ కుమార్తె సౌభాగ్యలక్ష్మి- పవన్ వివాహ వేడుకకు ఆదివారం పలు రాజకీయ పార్టీలకు చెందిన నేతలు పట్టణ పుర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి అక్షింతలు వేశారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ ఉద్యమ ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు, వేములవాడ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు, రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు గీతారెడ్డి, జానకిరెడ్డి, తెలంగాణ వేములవాడ జేఏసీ నాయకుడు బొజ్జ కనకయ్య, నేరెళ్ల తిరుమల గౌడ్, ఉద్యమ ఫోరం జిల్లా అధ్యక్షులు వారాల దేవయ్య రాష్ట్ర నలుమూలల నుండి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి స్కూల్ గేమ్స్ ఫుట్ బాల్ కు అఖిలేష్ ఎంపిక.



**తెలుగు వెలుగు కరీంనగర్ నవంబర్ 2**
కరీంనగర్ లోని ఆల్ఫోర్స్ హైస్కూల్లో చదువుతున్న గాండ్ల అఖిలేష్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ గేమ్ సెలక్షన్లో ఎంపికయ్యారు. ఫుట్ బాల్ లో అత్యంత ప్రతిభ కనబరిచిన నేపథ్యంలో సెలెక్ట్ చేశారు. వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ సెలక్షన్ లో ఫుట్ బాల్ ఆడారు. ఎవరైతే చాకచక్యంగా గోల్ చేసి ప్రతిభ కనబరిచిన వారిని సెలెక్ట్ చేశారు. అందులో భాగంగానే అఖిలేష్ ను సెలెక్ట్ చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తర్వాత జోనల్ లెవెల్ సెలక్షన్స్ ఉంటాయని అక్కడ ఎవరైతే ప్రతిభను కనబరుస్తారో వారిని రాష్ట్రస్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని ఫెడరేషన్ సభ్యులు చెప్పారు. సెలెక్ట్ అయిన ప్లేయర్స్ ని ఫెడరేషన్ సభ్యులు అభినందించారు.

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

- అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు
- రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు
- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 02:**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 1 ఉదయం 6:00 నుండి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామనీ, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# భక్తజనం.. భీమేశ్వర సన్నిధానం







- కోడె మొక్కుల చెల్లింపు
- కార్తీక దీపాలను వెలిగించిన భక్తులు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంది. భీమేశ్వరాలయంలో కోడె మొక్కులు ఆర్జిత సేవలైన కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, కుంకుమ పూజలు తదితర పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి సేవలో తరించారు. రాజన్న ఆలయంలో స్వామివారి లఘు దర్శనం కల్పించడం ఒకే క్యూ లైన్ ఏర్పాటు చేయడంతో భక్తులు ఒకింత అసహనానికి గురయ్యారు. కార్తీక మాసం కావడంతో రాజన్న ఆలయంతో పాటు భీమేశ్వరాలయంలో భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు. భక్తుల రద్దీని బట్టి ఇంచార్జ్ ఆలయ ఈవో రాజేష్ ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తులకు త్వరితగతిన దర్శనమయ్యే విధంగా చూశారు.

# వనస్థలిపురంలో ప్రకృతి ఆరోగ్య మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్





**తెలుగు వెలుగుని ప్రతినిధి వనస్థలిపురం నవంబర్ 2**
ఈరోజుల్లో ప్రజలు ప్రకృతితో మమేకమై జీవించడానికి ఇష్టపడుతున్నారు.ఓల్డ్ ఈస్ గోల్డ్ అనే భావన వస్తుంది.మనిషి శారీరక శ్రమ కోరుకోవడం లేదు.. షార్ట్ కట్ కోసం వెతుకుతున్నారు కానీ పెరుగుట విరుగుట కొరకే అన్నట్టు.. ఇవన్నీ ఏదో ఒక రోజు పోయి. పండించే పంట, తినే ఆహారం విషయంలో మళ్ళీ పాత పద్ధతులు వస్తాయని నమ్ముతున్న.ప్రకృతి వ్యవసాయం కి ఈనాడు అంత పెద్ద ఆదరణ లభించక పోవచ్చు.. కానీ భవిష్యత్తులో ఖచ్చితంగా వస్తుంది.కెమికల్ వ్యవసాయం తగ్గించండి, శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి అని మన ప్రధాని నరేంద్ర మోదీ గారు పిలుపు ఇచ్చారు. నార్త్ ఇండియాలో ఎక్కువ రాగి జావ, మక్క జొన్న గటక పెడుతున్నారు.
మనిషి మానవ సంబంధాల కోసం వెతుక్కుంటున్నాడు.కాన్సర్ వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు. దీనికి ప్రధాన కారణం రసాయన ఎరువులు, కాలుష్యం.ఇలాంటి సెమినార్లు పెట్టీ ఇంకా చైతన్యవంతం చేయండి పట్టు వదల వద్దు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి.మన ఆహారపు అలవాట్లు చాలా మంచిది.వీటిని ప్రపంచ ఆచరించే రోజు వస్తుంది.మనకు మళ్ళీ విశ్వగురు స్థానం దక్కుతుంది మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

# రాజన్న ఆలయ పరిసరాల్లో అన్నదానం







- దాతల సహకారంతో 1654 రోజులుగా ఏర్పాటు

**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1654 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజన్న ఆలయ పరిసరాలైన శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు



**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 2**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సలీం పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ చౌరస్తాలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు ఎమ్మెల్సీ బల్మూరివెంకట్ అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి జన్మదిన వేడుక సంబరాలు జరిపి స్వీట్ అను పంపిణీ చేశారు. అనంతరం జమ్మికుంట శివాలయంలో మహా అన్నదాత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎమ్మెల్సీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు,ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వో ల్లాల శ్రీనివాస్ , రమేష్, కృష్ణ మోహన్ సలీం పోతుల శ్రీనివాస్, గడ్డం రమేష్, శ్రీనివాస్, కోరెసదానందం, నరికె సుమన్, రమేష్ వంశి రెడ్డి చింటూ, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం నవంబర్ 03 2025

# కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ను గెలిపించండి

**- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ET నరసింహ**

**హైదరాబాద్ /జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటి నరసింహా గారు అన్నారు.ఆదివారం నియోజకవర్గం పరిధిలోని ఎల్లారెడ్డి గూడ డివిజన్ లో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) హైదరాబాద్ జిల్లా కౌన్సిల్ ఆధ్వర్యంలో ఇంటింటికి కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈటి నరసింహ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత రెండు పర్యాయాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ప్రజలను,ప్రజల అవసరాలను పట్టించుకోకపోగా పార్టీ నాయకులు ఒంటెద్దు పోకడలతో రాష్ట్ర అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తూ కుటుంబ పాలన కొనసాగించారని,పదేళ్ల కాలంలో విద్యావ్యవస్థ, వైద్యం, ఉపాధిని పట్టించుకోకుండా



అధికార వ్యామోహంతో నిరంకుశంగా వ్యవహరించారని అన్నారు. మరో పక్క భారతీయ జనతా పార్టీ యువత మరియు ప్రజల ఉపాధి కల్పన గురించి ఏమాత్రం మాట్లాడకుండా, విభిన్న మతాలు కలిసి ఉండే సున్నితమైన హైదరాబాద్ నగరంలో మత విద్వేషాలు రెచ్చగొట్టడం ద్వారానే పార్టీ బలపడాలని చూస్తుందని ఎద్దేవా చేశారు.కేంద్ర ప్రభుత్వం యువతకు ఇచ్చిన ఉద్యోగ హామీని నిలుపుకోలేకపోవడంలో, పునర్విభజన తర్వాత తెలంగాణకు రావలసిన నిధులను కేటాయించలో విఫలమైందని అన్నారు. నియంతృత్వ కుటుంబ పాలన గద్దె దించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని ప్రక్షాళన చేసే దిశగా విద్యా కమిషన్ ఏర్పాటుచేసిందని, అదేవిధంగా రాష్ట్రంలో ఒక నూతన విద్యా విధానాన్ని తీసుకొచ్చేందుకు ఒక కొత్త కమిటీని ఏర్పాటు చేసిందని, అదేవిధంగా పేదలకు ఉచిత వైద్యం అందుబాటులో ఉండేందుకు నూతన ప్రదేశంలో ఉస్మానియా హాస్పిటల్ పునర్నిర్మాణంకై ముందడుగు వేసిందని, రాష్ట్రంలో మహిళల ఆర్థిక స్థిరత్వం కోసం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని,నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పేరిట నూతన గృహాలు కట్టించి సమగ్రమైన అభివృద్ధికి పట్టం కడుతుందని అన్నారు. ప్రచారంలో రాష్ట్ర సిపిఐ కార్యదర్శి వర్గ సభ్యుడు వి ఎస్ బోస్ ,హైదరాబాద్ జిల్లా కార్యదర్శి స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, జిల్లా కార్యవర్గ సభ్యులు కాంపల్లి శ్రీనివాస్ మరియు నేర్లకంటి శ్రీకాంత్, బాలకృష్ణ, నరసింహ, అడ్వకేట్ నాగేష్ ,లెనిన్,యాదిలాల్, భీముడు, ఉదయ్ కుమార్, అశ్వన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# విత్తన ముసాయిదా చట్టం-2025 పై, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశం

**హైదరాబాద్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

విత్తన ముసాయిదా చట్టం-2025 పై, డ్రాఫ్ట్ కమిటీ సభ్యులతో వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు సమావేశమై, డ్రాఫ్ట్ కమిటీ ప్రతిపాదించిన 'ముసాయిదా చట్టం విధివిధానాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భముగా వ్యవసాయ శాఖ మంత్రి మాట్లాడుతూ వ్యవసాయంలో విత్తనం అనేది ప్రాథమిక అవసరం అనీ, వ్యవసాయం / ఉద్యానవనంలో నకిలీ విత్తనాలు మార్కెట్లోకి రావడం వల్ల తీవ్ర నష్టాన్ని చవిచూస్తున్నారని, విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 అమలులో పలు లోపాలు ఉండటంతో విత్తన సంస్థలు చట్టంలోని బాలహీనతను దుర్వినియోగం చేస్తున్నాయని, దానిని అధిగమించేందుకు వీలుగా డ్రాఫ్ట్ కమిటీ వేసిన సందర్భాన్ని గుర్తు చేశారు. ఈ సందర్భముగా డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ప్రతిస్పందిస్తూ ప్రస్తుత విత్తన చట్టాల వివరాలు, వాటిలో ఉన్న లోపాలు, తద్వారా రైతులు ఏవిధంగా నష్టపోతున్నారు అని వివరించడం జరిగింది. ఆ వివరాలు చూసుకొన్నట్లైతే ప్రస్తుతము అములులో ఉన్న విత్తన చట్టం, 1966.

1. నోటి పై చేసిన వంగడాలకు మాత్రము వర్తిస్తుంది.
2. విత్తనోత్పత్తి పై చట్టపరంగా ఎటువంటి నియంత్రణ లేదు.
3. విత్తన రకాలు మరియు హైబ్రిడ్ల రిజిస్ట్రేషన్ తప్పని సరికాదు.
4. ధరల నియంత్రణ మరియు ధరల స్థిరీకరణకు అధికారము లేకపోవడం.
5. రైతులు పండించిన పంటలో నాణ్యత లేని విత్తనముల సరఫరా చేయబడటం మూలంగా పంట నష్టము వాటిల్లినప్పుడు త్వరితగతిన పరిష్కరించి, ఆ విధంగా సరఫరా చేసిన కంపెనీ నుండి నష్టపరిహారం పొందు వీలు లేక పోవడం.
6. ప్రత్యేక పరిస్థితులలో విత్తన పంటలు వేసి విత్తన ఉత్పత్తిలో ఒప్పందం కుదుర్చుకున్న విధంగా కాకుండా ఉల్లంఘించినట్లైతే ఆ విత్తన రైతులకు తగు నష్టపరిహారం ఇప్పించే వీలులేక పోవడం.
7. విత్తన ఉత్పత్తి మరియు పంపిణీకి సంబంధించిన అనుబంధ అంశాల పై నియంత్రణ అవకాశాలు లేవు.
8. పచ్చిరొట్ట విత్తనాలు చట్ట పరిధిలో లేక పోవడము.
9. చట్టాన్ని ఉల్లంఘించిన వ్యక్తులు లేదా సంస్థల పై



తీసుకోనే చర్యలు లేదా విధించే శిక్షలు కఠినతరంగా లేకపోవడం

మొదలగు పై అంశములను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత విత్తన చట్టం ను ముసాయిదా 2025 రూపొందించడం జరిగిందని సభ్యులు వివరించారు.

ఐతే ప్రస్తుత ముసాయిదా తెలంగాణలో విత్తన ఉత్పత్తికి సంబంధించి తయారు చేయడం జరిగిందని, ఇందులో ప్రధానంగా విత్తన రైతుల హక్కులు, సంక్షేమం కాపాడడం, రైతు-కంపెనీ ఒప్పందాల్లో న్యాయం, నాసిరకం విత్తనాల వల్ల నష్టం కలిగిన రైతులకు పరిహారం చెల్లించే విధంగా చట్టం, పారదర్శకత, భాద్యత, నియంత్రణలను బలోపేతం చేయడం, సాంప్రదాయ విత్తనాల పరిరక్షణ, నిల్వ ప్రోత్సాహం వంటి అంశాలను చేర్చినట్లు, మొత్తం 8 ఆద్యాయాలు, 32 సెక్షన్లు పొందుపర్చినట్లు తెలియజేసారు. విత్తనోత్పత్తికి సంబంధించి ఒక సంస్థాగత వ్యవస్థ ఏర్పాటు చేయడం, విత్తన ఉత్పత్తి నియంత్రణ, పర్యవేక్షణ మరియు వివాదపరిష్కారాలు ఇందులో పొందుపరచడం జరిగిందని తెలిపారు. అంతే గాక విత్తన రైతుల సంక్షేమం కోసం విత్తన రైతులకు క్రెడిట్ పెంచి ఇవ్వడం, విత్తనోత్పత్తిపై సాంకేతిక శిక్షణ కార్యక్రమాలు రూపొందించడం, సీడ్ కో ఆపరేటివ్ లు మరియు కమ్యూటి సీడ్ బ్యాంకులకు ఆర్థిక సహాయం లాంటి విషయాలు కూడా పొందుపర్చడం జరిగిందని తెలిపారు. విత్తన ఉత్పత్తి నియంత్రణ కోసం రాష్ట్ర లైసెన్స్ ఉన్న సంస్థలకే అనుమతి, రైతు, ఆర్గనైజర్, కంపెనీ మధ్య త్రి పక్ష ఒప్పందం, కంపెనీలు విత్తన ప్రోగ్రాం సమర్పించడం తప్పని సరి చేయడం చెల్లింపులో 2/3 భాగం సరఫరా కాలంలో మిగతా భాగం %+ూ×% తరవాత 30 రోజుల్లో చెల్లించే విధంగా మరియు రిజిస్ట్రేషన్ కు నిర్దిష్ట కాల పరిమితి విధించడం లాంటివి ఉన్నాయి. ఈ సందర్భమున డ్రాఫ్ట్ కమిటీ సభ్యులు ఒక్కొక్కరు వారి అభిప్రాయాలను గౌరవ మంత్రివర్యులకు తెలియచేసారు. పిమ్మట మంత్రి వర్యులు మాట్లాడుతూ 'ప్రస్తుతం చట్టంలో ఉన్న అన్నీ నిబంధనలను, విత్తన కంపెనీల నియంత్రణలో ఉన్న సాధ్య సాధ్యలను పూర్తిస్థాయిలో పరిశీలించి వాటిని అమలు చేయడం ప్రస్తుత కర్తవ్యం అనీ, కేవలం విత్తనోత్పత్తికే పరిమితం కాకుండా విత్తనం కొన్న ప్రతీరైతుకు, పంట నష్టపోయిన సందర్భములో న్యాయం జరిగే విధంగా చూడడం మన తక్షణ భాద్యత అని దీనికి ప్రస్తుత చట్ట పరిధిలో ఉన్న అన్నీ అవకాశాలు పరిశీలించాల్సిందిగా సూచించారు. అదే విధంగా ఒక ప్రక్క చట్ట బద్ధంగా వ్యవహరిస్తూ, నాణ్యమైన విత్తనోత్పత్తి చేస్తూ, రైతులకు నాణ్యమైన విత్తనాలను అందిస్తూన్న కంపెనీలకు ప్రోతహిస్తూ, అదే సమయంలో రాత్రికి రాత్రే, పుట్టుకొస్తు R&D Facilities లేకుండా సంవత్సరానికో కొత్తరకాన్ని ఉత్పత్తి చేస్తున్న కంపెనీల పట్ల కఠినంగా వ్యవహరించే విధంగా చూడాలి అని, వీటిని నియంత్రించే విధంగా ముసాయిదా రూపకల్పన జరగాలని ఆకాంక్షించారు.

గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడు దేశంలో మొట్ట మొదటి సారి ప్రత్తి విత్తన చట్టం తీసుకువచ్చి రూ 1800/- గా ఉన్న బిటి ప్రత్తి ప్యాకెట్ ధర రూ 650/- కు తీసుకువచ్చామని తర్వాత దేశవ్యాప్తంగా ప్రత్తి ప్యాకెట్ల ధర నియంత్రణ ఆరంభమైందని గుర్తు చేశారు. ప్రస్తుత చట్టం ముసాయిదా కూడా అవసరమైతే కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. అదే సమయంలో తెలంగాణ రాష్ట్రంలో తీసుకొచ్చే చట్టం, అమలులో ఉన్న చట్టాలకు అనుబంధంగా మాత్రమే తీసుకువస్తున్నమని, ప్రస్తుత చట్టం లేని అంశాలను మరియు పరిహారం చెల్లింపు వంటి వాటిపై దృష్టి సారించాలని, న్యాయ సమీక్షను నిలబడే విధంగా పటిష్టంగా రూపొందించాలని కోరారు.

ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ సంచాలకులు డా॥ B. గోపి IAS గారు, సీడ్ కార్పొరేషన్ ఛైర్మన్ అన్వేష్ రెడ్డి అడ్వకేట్ సునీల్ కుమార్ గారు, సీడ్ డైరెక్టర్ M.V నగేష్ కుమార్ గారు, ED రామాంజినేయులు శ్రీనివాస్ రెడ్డి గారు, పాలసీ నిపుణులు D. నరసింహారెడ్డి K. శివ ప్రసాద్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచారం - బిజెపి మహా పాదయాత్ర.

**హైదరాబాద్ / జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో భాగంగా బిజెపి అభ్యర్థి లంకల దీపక్ రెడ్డి గారి విజయం కోసం భారతీయ జనతా పార్టీ ఆదివారం రోజు మహా పాదయాత్రను నిర్వహించింది. ఈ పాదయాత్రను బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు రహ్మత్‌నగర్ డివిజన్‌లోని పార్టీ కార్యాలయం వద్ద నుండి ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు, ప్రజా ప్రతినిధులు, వేలాదిమంది కార్యకర్తలు పాల్గొన్నారు.

పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతూ, "జై బిజెపి" నినాదాలతో మారుమ్రోగించారు. అడుగడుగునా ప్రజల ఉత్సాహం రెట్టింపు అయింది. గడపగడపకు వెళ్లి ప్రజలను పలకరిస్తూ, వారి సమస్యలను తెలుసుకుంటూ రాంచందర్ రావు పాదయాత్ర కొనసాగించారు. ప్రతి బస్తీలో, కాలనీల్లో బిజెపి రథసారధికి ఆత్మీయ స్వాగతం పలికారు.

జూబ్లీహిల్స్ ప్రజలతో బిజెపి నాయకులు నేరుగా మమేకమవుతూ, కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ పాలనల్లో జరిగిన అన్యాయాలను, ప్రజలతో చేసిన మోసాలను వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యం, అసమర్థత వల్ల పలు బస్తీల్లో చోటుచేసుకున్న సమస్యలను, వెనుకబాటును వివరిస్తూ ప్రజల్లో చైతన్యం కలిగించారు. ఈ కార్యక్రమం జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో బిజెపి విజయం సాధించేందుకు ఉత్సాహాన్ని, నమ్మకాన్ని మరింత పెంచింది.

పాదయాత్ర సందర్భంగా రహ్మత్‌నగర్ నుంచి శ్రీరాంనగర్‌కు వెళ్లే ప్రధాన రహదారి అక్రమ పార్కింగ్‌లతో నిండిపోయి ఉందని, ఒకవైపు డ్రైనేజీ దుర్వాసనతో పాటు డస్ట్‌బిన్లు నిండిపోవడంతో చెత్త రోడ్డు మీద పేరుకుపోయి పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు రాంచందర్ రావు గారికి తెలిపారు. పలు బస్తీల్లో డ్రైనేజీలు నిండిపోయినా అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. 420 హామీలిచ్చి కాంగ్రెస్ పార్టీ అందరినీ మోసం చేసింది. రెండేళ్ల పాలనలో ఒక్కరికి కూడా మంచి జరగలేదు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల ఇండ్లు కూలగొట్టడు



అనేలా భయపెడుతున్నారని ప్రజలు రాంచందర్ రావు గారికి విన్నవించారు.

అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు వృద్ధులకు రూ.4 వేల పింఛన్ ఇస్తామన్నారు, ఆడబిడ్డలకు నెలకు రూ.2500 ఇస్తామన్నారు, కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చలేదు. రియల్ ఎస్టేట్ బందైంది, ఆటో కార్మికుల కారోబార్లు దెబ్బతిన్నాయి, పరిశ్రమలు పారిపోతున్నాయంటూ ప్రజలు తమ సమస్యలను రాంచందర్ రావు గారికి వివరించారు. ఇదే సమయంలో ఎంఐఎం నాయకుల అండదండలతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అనుచరులు బెదిరింపులకు పాల్పడుతున్నారని, కత్తులతో దాడులు చేస్తున్నారని భయాందోళన వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా రాంచందర్ రావు గారు మాట్లాడుతూ.. "బిజెపి వస్తే భద్రత లభిస్తుంది. ఎంఐఎం%-%కాంగ్రెస్%-%బీఆర్ఎస్ కుమ్మక్కు రాజకీయాలకు ఇక ముగింపు పలికే సమయం వచ్చింది. అభివృద్ధి, భద్రత, పారదర్శకతను తీసుకొచ్చే బిజెపికి ఓటు వేయండి అని ప్రజలను కోరారు.

భారీగా తరలివచ్చిన ప్రజలు, కార్యకర్తలు, బిజెపి నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పాదయాత్ర నిర్వహించారు. ఎటు చూసినా జనం, దారిపొడవునా అశేష అభిమానం.. చిరునవ్వుతో అడుగులు వేస్తూ, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, వారి సమస్యలను వింటూ, ప్రజల్లో ఆశలు చిగురింపజేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ రాంచందర్ రావు గారు పాదయాత్ర కొనసాగించారు. అభిమానులతో ఫొటోలు దిగుతూ, ప్రతి ఒక్కరిని ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు.

రహమత్ నగర్ లో పాదయాత్రలో రా%శీ%చందర్ రావు మాట్లాడుతూ

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో జూబ్లిహిల్స్ అభ్యర్థి లంకల దీపక్ రెడ్డికి మద్దతుగా మహా పాదయాత్ర నిర్వహించామన్నారు. జూబ్లిహిల్స్ నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరు కమలం గుర్తు చూపించినప్పుడు ఓటు వేస్తామంటూ చెబుతున్నారని సంతోషం వ్యక్తం చేసారు..

జూబ్లిహిల్స్ ఎన్నికల్లో బిజెపి తప్పకుండా గెలుస్తుందని నేను నమ్ముతున్నానంటూ ఆశాభావం వ్యక్తం చేసారు. జూబ్లిహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ ను ఓటమి భయం వెన్నాడుతోందని ఎద్దేవా చేసారు.ముఖ్యమంత్రి భయపడతున్నందునే ఎన్నికల ముందు మైనారిటీని మంత్రిని చేసి గంపగుత్తగా ఓ వర్గం ఓట్ల కోసం ఆరాట పడుతున్నాడని దుయ్యబట్టారు.

చట్టపరంగా కరెక్ట్ అయినా ఓట్ల సమయంలో ఇలా చేయడం నైతికంగా తప్పని స్పష్టం చేసారు. బెదిరించి ఓట్లు కొల్లగొట్టాలని కాంగ్రెస్ చూస్తుండగా.. డబ్బులు వెదజల్లి ఓట్లు రాబట్టుకోవాలని బీఆర్ఎస్ భావిస్తోందన్నారు. ఈ రెండు పార్టీలు ఒకటే.. రెండు పార్టీలు కలిసి బిజెపిని ఓడించాలని పన్నాగాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ జూబ్లిహిల్స్ ప్రజలను అంధకారంలో ఉంచుతోందని బిజెపి పాదయాత్ర సందర్భంగా మీడియాల లైట్లే మాకు వెలుగునివ్వడం గుర్తించాలని జూబ్లిహిల్స్ ప్రజలు మోసాన్ని అర్థం చేసుకునిబిజెపిని గెలిపిస్తారని రా%శీ%చందర్ రావు తెలిపారు

జూబ్లీహిల్స్ ప్రజల విశ్వాసం, ప్రేమ, ఉత్సాహం %-% ఈ మహా పాదయాత్రను విజయవంతం చేశాయి. ప్రజల ఆశీర్వాదంతో బిజెపి ఈ ఉపఎన్నికలో విజయం సాధిస్తుందని రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు గారు విశ్వాసం వ్యక్తం చేశారు.

# నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు

**మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

**సమావేశంలో పాల్గొన్న మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఇతర ముఖ్య నేతలు**



**హైదరాబాద్ / జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులని నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు,కాపులు ఐక్యంఅన్నారు టీపీసీసీ చీఫ్ పాయింట్స్రాహుల్ గాంధీ సందేశం ఉద్యమంగా మారిందని రాహుల్ గాంధీ ఆకాంక్ష ఎవరు ఎంత నిష్పత్తిలో ఉన్నారో వారికంతా నినాదం ఉద్యమంగా మారి ఊతమిస్తున్న సందర్భంఅని బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడేందుకు బలం ఇచ్చింది రాహుల్ గాంధీ ఆకాంక్ష తెలంగాణలో బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం పోరాడుతున్న తీరును యావత్ దేశం గమనిస్తోందని పేర్కొన్నారు కాంగ్రెస్ పార్టీ బీసీలకు నాయకత్వ అవకాశాన్ని కల్పించిందని బిఆర్ఎస్ లో బీసీ బిడ్డలను రాష్ట్ర అధ్యక్షులుగా చేయగలరా?మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ బీసీ బిడ్డ హనుమంతు రావును పిసిసి అవకాశం కల్పించారు. అప్పుడు NSUI ప్రెసిడెంట్గా ఉన్నానని తెలిపారు బీసీ బిడ్డలను రాష్ట్ర అధ్యక్షులుగా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదని బీసీలు ఏకం కారనే భరోసా బిజెపి బిఆర్ఎస్ పార్టీల్లో ఉందని అన్నారు ప్రతి ఒక్కరికి కులాభిమానం ఉన్న పర్వాలేదు కానీ కులపిచ్చి ఉండకూడదని బీసీలు ఐక్యంగా ఉంటేనే బలం బిజెపి నాయకులకు చిత్తశుద్ధి ఉంటే ఒక్కరోజులో బీసీ రిజర్వేషన్లు చట్టంగా మారుతుందని బీసీలు ఏకమైన రోజు తిరుగుండదని బీసీ నినాదం బలంగా ఉన్న సమయంలో అధిష్టానం బీసీ బిడ్డ నవీన్ యాదవ్ కు జూబ్లీహిల్స్ టికెట్ ఇచ్చిందని వెల్లడించారు బీసీలందరూ ఏకమై బీసీ బిడ్డ నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని నవీన్ యాదవ్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోకుంటే బీసీ రిజర్వేషన్ల గురించి మీరు ఏం మాట్లాడతారని ప్రశ్నిస్తారూనవీన్ యాదవ్ గెలుపు మనందరికీ ప్రతిష్టాత్మకం నవీన్ యాదవ్ గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపించుకొని బీసీల తడాఖా చూపే అవకాశం వచ్చిందని తెలిపారు

# మణుగూరు పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి

**మణుగూరు పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు దాడి చేసి దహనం చేసిన ఘటనపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం**

**హైదరాబాద్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

మణుగూరు పార్టీ కార్యాలయంపై కాంగ్రెస్ గూండాలు ఆదివారం దాడి చేసి దహనం చేసిన ఘటనపై భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో గూండాల రాజ్యం, రౌడీయిజం పెరిగిపోయిందని కేటీఆర్ మండిపడ్డారు.

ఈ సంఘటన తెలుసుకున్న వెంటనే కేటీఆర్ గారు జిల్లా పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు గారితో ఫోన్‌లో మాట్లాడారు. 60 లక్షల భారత రాష్ట్ర సమితి కుటుంబమంతా మణుగూరు పార్టీ శ్రేణులకు తోడుగా ఉంటుందని, ధైర్యంగా ఉండాలని అన్నారు. త్వరలోనే మణుగూరును సందర్శిస్థానని కేటీఆర్

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ సత్తా చాటాలి



**కాంగ్రెస్ శ్రేణులకు మంత్రి జూపల్లి దిశా నిర్దేశం**

**హైదరాబాద్ / జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఉప ఎన్నికను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా పని చేయాలని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. ఎర్రగడ్డ డివిజన్ లో ఓ ఫంక్షన్ లో ఏర్పాటు చేసిన ముఖ్య నాయకులు, డివిజన్ , బూత్ ఇంచార్జ్ లో సమావేశంలో మంత్రి పాల్గొని, దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ ఇంచార్జ్ లు, డివిజన్, బూత్ లెవెల్ ఇంచార్జ్ లు సమన్వయం చేసుకుని విస్తృత ప్రచారం నిర్వహించాలని చెప్పారు. ప్రతీ ఓటరును కలుస్తూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి, కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయానికి ప్రతి ఒక్కరు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని తెలిపారు.

తెలుగు-వెలుగు

సోమవారం నవంబర్ 03 2025

# ఇక వచ్చేది బీఆర్‌టస్ ప్రభుత్వమే

**బీఆర్ఎస్‌లో చేరిన మాజీ కార్పొరేటర్, బీజేపీ నేత నవతా రెడ్డి**
**కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్**

**హైదరాబాద్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

ఈ చేరికలతో అందరికీ ఓ మెసేజ్ పోతోందని ఇక వచ్చేది బీఆర్‌టస్ ప్రభుత్వమే అని మీ చేరికలతో అర్థమవుతోందని వెల్లడించారు రెండేళ్లలో రాష్ట్రం ఎలా అయ్యిందో అందరూ ఆలోచించాలని కాంగ్రెస్ ప్రభుత్వంలో రియల్ ఎస్టేట్ నాశనం అయ్యిందని సంక్షేమ పథకాలన్నీ బంద్ అయ్యాయని తెలిపారు కొత్త కార్యక్రమాలు లేకపోగా.. ఉన్నయి కూడా పోయాయని పదేళ్లు కేసీఆర్ ఉన్నప్పుడే బాగుండేది అని అందరూ చెబుతున్నారని 500 రోజుల్లో మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా రాబోతున్నారని జూబ్లీహిల్స్‌లో మాగంటి గోపినాథ్ చనిపోవడం వల్ల ఉప ఎన్నిక వచ్చిందని గోపినాథ్ సతీమణి సునీత బీఆర్ ఎస్ తరఫున బరిలోకి దిగుతోందని కానీ.. ఒక మీటింగ్‌లో గోపీనాథ్‌ను తలుచుకొని సునీత కన్నీళ్లు పెట్టుకుంటే దాన్ని కూడా కాంగ్రెస్ విమర్శిస్తోందని పేర్కొన్నారు ఒక ఆడబిడ్డకు ఆమె భర్త చనిపోతే ఏడుపు రాదాకాంగ్రెస్ నేతల ఇంట్లో ఎవరైనా చనిపోతే వాళ్లు ఏడ్వరాచనిపోయిన వారిని తలుచుకొని ఏడిస్తే కూడా రాజకీయం చేస్తున్న కాంగ్రెస్‌కు బుద్ధి చెప్పాలని అన్నారు రెండేళ్లలో ఎవరికైనా లాభం జరిగిందా



దేవుళ్ల మీద కూడా ఒట్టేసి మాట తప్పారు కాంగ్రెస్ నేతలని మహిళలకు రూ,4000, యువతులకు రూ.2500, తులం బంగారం అంటూ నోటికొచ్చిన హామీలు ఇచ్చారని అడ్డగోలు హామీలు ఇచ్చి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని ఇచ్చిన హామీలపై కాంగ్రెస్ నేతలు, సీఎం రేవంత్ రెడ్డిని నిలదీస్తే.. నన్నెవరు నమ్మట్లేదు అంటున్నారని ఢిల్లీకి పోతే దొంగలా చూస్తున్నారని అంటున్నారు.. మరి దొంగను దొంగలాగానే కదా చూస్తారని అన్నారు ఇంటికి పెద్దలాంటి నాయకుడే ఇలా మాట్లాడితే ఇంకెవరు నమ్ముతారని అప్పు తీసుకుంటే కూడా నిబద్ధతతో పనిచేయాలని వంద రోజుల్లో ఇస్తానన్న హామీలు ఏడు వందల రోజులైనా కాంగ్రెస్ నెరవేర్చట్లేదని వృద్ధులు, నిరుద్యోగులు, మహిళలు, యువతులు అందరూ హామీల గురించి అడుగుతున్నారుచేతకాకపోతే.. అధికారంలోకి రావడానికి అడ్డమైన హామీలు ఇచ్చినా.. నాతో కావట్లేదని రేవంత్ రెడ్డి పక్కకు కూర్చోవాలని చెప్పారు కరోనా సమయంలో రూపాయి ఆదాయం లేకపోయినా కేసీఆర్ ఏ ఒక్క పథకాన్నీ ఆపలేదని ప్రభుత్వాన్ని నడిపేవాళ్లకు తెలివి ఉంటే అలా ఉంటదని తెలివి లేకపోతే కాంగ్రెస్ ప్రభుత్వంలాగ ఉంటుందని ఆరోపించారు కాంగ్రెస్ ప్రభుత్వంలోని మంత్రులు రోజు కొట్టుకుంటున్నారని వాళ్ల మూటల గురించి తప్ప.. ప్రజలకు ఏం చేయాలన్న ఆలోచన లేదని మూటలు వసూలు చేయాలి.. ఢిల్లీకి పంపాలన్నదే వాళ్ల ఆలోచనశేరిలింగంపల్లి ఎమ్మెల్యే అభివృద్ధి కోసమో, ప్రజల కోసమో పార్టీ మారలేదని 11 ఎకరాల భూ కబ్జాను కాపాడుకునేందుకే ఆయన కాంగ్రెస్‌లో చేరారుశేరిలింగంపల్లి నియోజకవర్గానికి కేసీఆర్ రూ.9వేల కోట్లు ఇచ్చి అభివృద్ధి చేశారని తెలిపారు కరెంటు, మంచినీటి సమస్యను కేసీఆర్ తీర్చారని కేసీఆర్ కిట్, ఆడబిడ్డకు రూ.13 వేలు, మగపిల్లాడు పుడితే రూ.12వేలు ఇచ్చాంహైదరాబాద్‌ను నాశనం చేయడం తప్ప.. రేవంత్ చేసింది ఏమీ లేదని జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్‌ను ఓడించి వారికి బుద్ధి చెప్పాలిమైనార్టీ డిక్లరేషన్ అన్నారు.. రూ.4వేల కోట్ల బడ్జెట్ అన్నారు.. ఇలా ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేశారని మండిపడ్డారు అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి మోసం చేశారని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే పోతే.. ఇంకో ఎమ్మెల్యేను సిద్ధం చేసుకుందాంఅని మళ్లీ రాబోయేది మన ప్రభుత్వమేజూబ్లీహిల్స్‌లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు

# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారం

**యూసుఫ్ గూడా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో యూసుఫ్ గూడా డివిజన్ ఇంచార్జి ముఖ్య నేతలతో ఆదివారం మంత్రులు పొన్నం ప్రభాకర్,ఉత్తమ్ కుమార్ రెడ్డి ల సమావేశం**
**సమావేశంలో పాల్గొన్న ఏఐసిసి కార్యదర్శి సంపత్ కుమార్, ఎమ్మెల్యేలు బత్తుల లక్ష్మారెడ్డి కసిరెడ్డి నారాయణ రెడ్డి ,శివసేన రెడ్డి, బెల్లయ్య నాయక్, గిరిధర్ రెడ్డి, లక్ష్మణ్ యాదవ్, నూతి శ్రీకాంత్ గౌడ్,నల్లపనేని అనిల్**



**హైదరాబాద్ / జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు మద్దతుగా ప్రచారాన్ని వేగవంతం చేయాలని నేతలకు మంత్రుల దిశా నిర్దేశంఅని

యూసుఫ్ గూడా డివిజన్ లో డోర్ టూ డోర్ ప్రచారంలో ప్రతి ఇంటింటికీ ప్రజా పాలన ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలు తీసుకెళ్లాలని సూచనఅని

ప్రతి 100 ఓటర్లకు ఒక ఇంచార్జి ఏర్పాటు చేసుకొని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేసేలా కార్యాచరణ చేశామని తెలిపారు

# యువత భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారు

**హైదరాబాద్ నవంబర్ 02 జాతీయ భూమి**

దేశంలోని బడుగు బలహీన వర్గాలతో పాటు యువత భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని, పెద్దఎత్తున బిజెపిలో చేరుతున్నారని తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు అన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలతో ప్రభావితమై ఈరోజు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారని తెలిపారు. భారతీయ జనతా పార్టీ కేంద్ర నాయకత్వం దేశంలో ఒక అవినీతి రహితమైన ప్రభుత్వాన్ని దేశ ప్రజలకు అందించిందన్నారు. రాబోయే రోజుల్లో కూడా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వ సారథ్యంలో దేశం మరింత ఉన్నత స్థాయికి చేరుకుంటుందన్నారు.. వికసిత భారత్‌గా, ఒక ఆత్మనిర్భర భారత్‌గా ఈరోజు భారత్ దూసుకుపోతుందంటే మోదీ కారణమన్నారు. అందుకే ప్రజలందరూ ఆదివారం రోజు భారతీయ జనతా పార్టీ వైపు చూస్తున్నారని పేర్కొన్నారు. వనపర్తి జిల్లా అధ్యక్షుడి సమక్షంలో బీజేపీ రాష్ట్ర కార్యక్రమం లో BRS, కాంగ్రెస్ కు చెందిన వెంకటపాటి రాజన్న, నాగేశ్వర్ రావు గొల్లపల్లు, నర్సింగ్ రావు G శివ కుమార్, కరణ్ దేవ్ లకు బిజెపిలోకి ఆయన సాదర స్వాగతం



పలికారు. అంతేకాదు అందరు

యువకులు, మహిళలు, విద్యావంతులు బీజేపీలో చేరాలని ఆహ్వానం పలికారు. అందరి సహకారంతో తెలంగాణ భవిష్యత్తుని అద్భుతంగా తీర్చిదిద్దుదాం అని రాంచందర్ రావు పిలుపునిచ్చారు.

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడిన ముఖ్యాంశాలు..**

ఈ రోజు వనపర్తి జిల్లాలో పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మైనారిటీ సోదరులు కూడా బీజేపీలో చేరారు. అందరికి స్వాగతం పలకుతున్నాం.అని ఈ చేరికల ద్వారా తెలంగాణలో ప్రజలు బీజేపీ వైపు చూస్తున్నట్టు మరొసారి స్పష్టమవుతున్నదని తెలిపారు నరేంద్ర మోదీ గారి మంచి పాలన, సంక్షేమ కార్యక్రమాలు, పథకాలు ప్రజలను ఆకర్షిస్తున్నాయని బడుగు, బలహీన వర్గాల ప్రజలు కూడా బీజేపీ వైపు చూస్తున్నారని బిజేపీ నాయకత్వం గత 12 సంవత్సరాలుగా అవినీతి రహిత ప్రభుత్వాన్ని అందిస్తోంది.""రాబోయే రోజుల్లో కూడా దేశం మరింత అభివృద్ధి చెందుతుందని వెల్లడించారు "తెలంగాణలో గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి కారణంగా ప్రజలను అసంతృప్తి పరిచిందని కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లు, కమీషన్లపై మాత్రమే ఆధారపడింది. అవినీతి, బెదిరింపులు, మత రాజకీయాలు సమస్యలను పెంచుతున్నాయి."ప్రజలు ఇప్పుడు బిజేపీకి అవకాశం ఇవ్వాలని జూబ్లీహిల్స్ ఎన్నికల్లో కాంగ్రెస్ డబ్బుతో ఓట్లు కొనుగోలు చేయడాన్ని ప్రజలు వ్యతిరేకిస్తున్నారు."యువకులు, మహిళలు, విద్యావంతులు బిజేపీలో చేరి తెలంగాణ భవిష్యత్తుని తీర్చిదిద్దుకోవాలని తెలిపారు

# హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డు పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి నవంబర్ 02 తెలుగు వెలుగు**

ఇటీవల భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బతిన్న హిమాయత్ సాగర్ సర్వీస్ రోడ్డు ఆదివారం పరిశీలించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

పరిశీలన సందర్భంగా ఎమ్మెల్యే ఎంబీడ్ అధికారులకు వెంటనే మరమ్మతు పనులు ప్రారంభించాలని ఆదేశాలు ఇచ్చారు.

ప్రజల సౌకర్యం మరియు భద్రత కోసం రహదారిని త్వరితగతిన పునరుద్ధరించేందుకు చర్యలు కొనసాగుతున్నాయి..

# చిన్న చింతకుంట కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థిగా పృట సరిత మహేష్ గౌడ్....???

- » కాంగ్రెస్ పార్టీ అంటేనే తన కుటుంబ పరిపాలనగా మహేష్ గౌడ్...!!!
- » టిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో ఎన్నో ఒడి దుడుకులను చవి చూసాం
- » ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పరిపాలన
- » రానున్న స్థానిక సర్పంచ్ ఎన్నికల్లో తాను సర్పంచ్ అభ్యర్థిగా
- » సరిత మహేష్ గౌడ్ ముందంజలోనే ఉంటానని తెలిపిన
- » aసరిత మహేష్ గౌడ్

**తెలుగు వెలుగు వెల్దుర్తి మాసాయిపేట్ ప్రతినిధి నవంబర్ 2**

మెదక్ జిల్లా నరసాపురం నియోజకవర్గం నర్సాపూర్ నియోజకవర్గ సమీపంలో ఉన్నటువంటి చిన్నచింతకుంట గ్రామ నివాసి సరిత మహేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ అంటే తానే నని గ్రామంలోని తనకు ఉన్నటువంటి పరపతితో తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న స్థానిక సమస్త సర్పంచ్ ఎన్నికలలో తాను కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనకు అండ దండలుగా ఉండి తన వెంట ఉండి గెలిపించుకొని బాధ్యత కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ఎంతో అవసరమని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం మేరకు తాను తమ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో



ఉంటానని సరిత మహేష్ గౌడ్ తెలిపారు వారిని గ్రామపంచాయతీ సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామంలోని ఉన్నటువంటి సమస్యలను సజావుగా తీర్చడానికి ముందు చూడండి ఉంటానని వారు తెలియజేశారు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయితే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి నిరుద్యోగులకు ఎన్నో ఉద్యోగాలను ఇప్పిస్తానని గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వం చవట మాటలే చెప్పిందే తప్ప పది సంవత్సరాలలో కుటుంబ పరిపాలన సాగించారే అందువల్లనే తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం రావాలని ఉద్దేశంతోనే తెలంగాణ రాష్ట్రంలో మూడోసారి జరిగినటువంటి అసెంబ్లీ ఎన్నికలలో ఇందిరమ్మ ప్రభుత్వానికి ఓటు వేసి మరి గెలిపించుకున్న ఓటర్లుకు ఎటువంటి అన్యాయం చెయ్యని కాంగ్రెస్ ప్రభుత్వం అని వారు తెలియజేశారు ప్రతిపక్ష నాయకులు తెలంగాణ రాష్ట్రంలో మూడవసారి జరిగినటువంటి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ప్రతిపక్ష నాయకులు ఆరోపణలు చేస్తున్నటువంటి ఆరోపణలు నమ్మవద్దని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆర్చి చూచి సర్పంచ్ ఎన్నికలను ఎలా నిర్ణయించాలో ఆయనకు తెలుసునని గత ప్రభుత్వం 10 సంవత్సరాలు బి ఆర్ ఎస్ నాయకులు కుక్కలు చంపిన విస్తరాకులుగా పరిపాలన సాధించారని అలాంటి పరిపాలన కాంగ్రెస్ పార్టీకి నచ్చదు అని ఉద్దేశంతోనే ఎన్నికలను ఆచితూచి స్థానిక సంస్థ ఎన్నికలను నిర్వహించే ఆలోచనలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గత ప్రభుత్వం మాదిరిగానే ప్రస్తుత పరిపాలన సాగిస్తే పరిపాలన సాగిస్తున్నటువంటి ముఖ్యమంత్రి ఒంటెద్దు పొగడతో తన కుటుంబ పరిపాలన సాగించేవారని అలాంటి వ్యక్తిత్వం లేని మనిషి నేటి తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న మంచి మనస్తత్వం ఉన్న రేవంత్ రెడ్డి ఆయన పరిపాలన ఎంతో గణనీయమైందని రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వ సర్పంచులు గెలుపొందడం ఖాయమని అందులో తాను కూడా ఒక సర్పంచ్ గా గెల్పొంది చిన్న చింతకుంట గ్రామాన్ని ఎంతో అభివృద్ధి పరిచే విధంగానే తాను కూడా కృషి చేస్తానని రాజకీయం అంటే తెలియని వారు కూడా రాజకీయాలు చేస్తున్నటువంటి సందర్భాలు ఎన్నో ఉన్నా కూడా వారికి రాజకీయం సుమారుగా 10 11 సంవత్సరాలు నుండి రాజకీయం అంటే తెలుసునని కాంగ్రెస్ పార్టీ నుండి సర్పంచ్ అభ్యర్థిగా నిలబడతానని వారు ఆశాభావం వ్యక్తం చేశారు

# ప్రతిపక్షాల 'జూటా' ప్రచారం నమ్మొద్దు

**ఉప ఎన్నికల కోసమే ఈ బురద జల్లే రాజకీయం**
**బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పండి**
**జూబ్లీహిల్స్ ఓటర్లకు మంత్రి శ్రీధర్ బాబు విజ్ఞప్తి**

**హైదరాబాద్ / జూబ్లీహిల్స్ నవంబర్ 02 తెలుగు వెలుగు**



హైదరాబాద్ మహా నగరాభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతిపక్షాలు చేస్తున్న 'జూటా' ప్రచారాన్ని నమ్మొద్దని ప్రజలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కోరారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల కోసమే మాపై బురద జల్లే రాజకీయాలు చేస్తున్న బీఆర్ఎస్, బీజేపీకి గట్టి గుణపాఠం చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ పరిధిలోని ఎల్లారెడ్డిగూడ, శ్రీనగర్ కాలనీ, ఎస్ఆర్ నగర్ తదితర ప్రాంతాల్లో ఆయన ఇంటింటికి తిరిగి విస్తృత ప్రచారం నిర్వహించారు. రెండేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ఓటర్లకు వివరించారు. తొమ్మిదేళ్ల బీఆర్ఎస్ పాలనలో మాటలు కోటలు దాటాయి తప్ప క్షేత్రస్థాయిలో నిజంగా ప్రజలకు ఒరిగిందేం లేదన్నారు. ఆ తప్పులను మా ప్రభుత్వం ఒక్కొక్కటిగా సరిదిద్దుతుందన్నారు. ప్రపంచ పటంలో హైదరాబాద్‌ను అత్యున్నత స్థానంలో నిలబెట్టేందుకు తమ ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా చేస్తున్న కృషిని వివరించారు. ఓవైపు బీఆర్ఎస్ పాలనలో గాడి తప్పిన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుతూనే... మరోవైపు ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని దశలవారీగా నెరవేర్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నామన్నారు. రాష్ట్రానికి కొత్త పెట్టుబడులు వస్తుంటే కొందరు ప్రతిపక్ష నేతలు తట్టుకోలేక మాపై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ఈ 20 నెలల వ్యవధిలోనే రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులను రాష్ట్రానికి తీసుకొచ్చామన్నారు. ఇదే మా ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి ఆందోళనకు గురి కావొద్దని భరోసా ఇచ్చారు. ఏ ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా ఆపబోమని స్పష్టం చేశారు. భావితరాల భవిష్యత్తు కోసం నిరంతరం పాటు పడే ఈ ప్రజా ప్రభుత్వానికి అండగా నిలవాలని జూబ్లీహిల్స్ ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యేలు విజయ రమణారావు, మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, జూబ్లీహిల్స్ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్‌బీఐ ఓబీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం సాధారణ సమావేశం

**హైదరాబాద్, నవంబర్ 2 తెలుగు వెలుగు**


**హైదరాబాద్ సర్కిల్ పరిధిలోని ఎస్‌బీఐ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సాధారణ సమావేశం నేడు కాచిగూడలోని మున్నూరు కాపు భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో రాజ్యసభ సభ్యుడు, బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షుడు డా. కె.లక్ష్మణ్ పాల్గొన్నారు.**

**ఈ సందర్భంగా డా. లక్ష్మణ్ మాట్లాడుతూ.. "బ్యాంకింగ్ రంగంలో వెనుకబడిన వర్గాల ప్రతినిధులు మరింతగా ముందుకు రావాలి. సంక్షేమం, నైపుణ్యాభివృద్ధి, మరియు సామాజిక న్యాయం లక్ష్యంగా ఇలాంటి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి" అని పేర్కొన్నారు.**

**సమావేశానికి ప్రధాన అతిథులుగా ఎస్‌బీఐ చీఫ్ జనరల్ మేనేజర్ సహదేవన్ రాధాకృష్ణన్, అలాగే జాతీయ వెనుకబడిన వర్గాల కమిషన్ సభ్యుడు భువన్ భూషణ్ కమల్ హాజరయ్యారు. ఉద్యోగుల సంక్షేమం, ఆర్థిక స్థితిగతులు, బ్యాంకింగ్ రంగంలో ఓబీసీ వర్గాల అభివృద్ధి అవకాశాలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.**

# మున్నూరు కాపులంతా నవీన్ యాదవ్ కు మద్దతు

- కాంగ్రెస్ పార్టీతోనే జూబ్లీహిల్స్ అభివృద్ధి.. మంత్రి పొన్నం
- జూబ్లీహిల్స్ లో వందల కోట్ల అభివృద్ధి చేసాం.చేస్తాం.. పీసీసీ చీఫ్
- కోకాపేటలో మున్నూరు కాపు భవన నిర్మాణం పూర్తి చేస్తాం. మంత్రి పొన్నం
- బీసీ 42 రిజర్వేషన్, బీసీ అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉంది..
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ సాధించేంతవరకు పోరాడుతా.. : మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్
- కోకాపేటలో మున్నూరు కాపు భవనాన్ని త్వరలో పూర్తి చేస్తా..



**హైదరాబాద్ ప్రతినిధి (జూబ్లీహిల్స్), నవంబర్2 తెలుగు వెలుగు**

జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, మున్నూరు కాపుల సంక్షేమం అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్లు పేర్కొన్నారు.. ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం పరిధిలో. ఆదివారం మూసాపేటలోని మెజెస్టిక్ గార్డెన్స్లో జరిగిన మున్నూరు కాపు, కాపుల ఆత్మీయ సమ్మేళన%శీ% లో. మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ,"నవీన్ యాదవ్, స్థానికుడు మీకు అందుబాటులో ఉండే నాయకుడు ఉన్నత విద్యావంతుడు

ఆయన ను ఆశీర్వదించి గెలిపించాలని ఆయన కోరారు.జూబ్లీహిల్స్ లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాం.. కంటోన్మెంట్ మాదిరి జూబ్లీహిల్స్ లో కూడా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుంది.. అన్ని సర్వేలు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని చెప్తున్నాయి.. యూసుఫ్ గూడా డివిజన్ లో ప్రజల స్పందన చూస్తే చాలా సంతోషంగా ఉన్నారు.. రేషన్ కార్డులు వచ్చాయి.. సన్న బియ్యం వస్తున్నాయి.. 200 యూనిట్ల ఉచిత విద్యుత్,500 కి గ్యాస్, ఆర్టీసీ లో ఉచిత బస్సు ప్రయాణం,మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పండి.. నేను పార్లమెంట్ సభ్యుడిగా ఉన్నప్పుడు మాజీ ఎమ్మెల్యే బొమ్మ వెంకన్న మున్నూరు కాపు సత్రం కడితే.. ఆ సభ్యుడి కన్నా ఎక్కువగా అండగా నిలబడిన. మన బలహీన వర్గాల బిడ్డకు అవకాశం వచ్చింది.. మనమంతా ఐక్యంగా ఉండి గెలిపించుకోవాలి.. రాబోయే మూడు సంవత్సరాల్లో మరిన్ని కార్యక్రమాలు చేపెడతాం "అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కోకాపేటలో మున్నూరు కాపు భవనం నిర్మాణాన్ని త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. బీసీ వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు చట్టపరంగా ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ అంశం ప్రస్తుతం కోర్టులో ఉన్నందున, చట్టబద్ధ మార్గంలోనే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. బలహీన వర్గాలన్నీ ఐక్యంగా పోరాడితేనే తమ హక్కులు సాధ్యమవుతాయని పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్కు మున్నూరు కాపు, కాపుల వర్గం నుండి ఏకగ్రీవ మద్దతు లభించిందని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అధ్యక్షులు మహేశ్కుమార్ గౌడ్, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వెంకటేష్ యాదవ్, చక్రి యాదవ్, శ్రీనివాస్ నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కవిత సమక్షంలో జాగృతి లో చేరిక
## మేక లలిత ఆధ్వర్యంలో భారీగా చేరికలు

**- సామజిక తెలంగాణ కోసం కవితక్క తో కలిసి పనిచేస్తాం..గురిగే నరసింహ కురుమ**

**హైదరాబాద్ ప్రతినిధి (జవహర్ నగర్) నవంబర్ 2 తెలుగు వెలుగు**



జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలువురు జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత సమక్షంలో జాగృతిలో చేరారు ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన వారంతా తెలంగాణ జాగృతిలో చేరడం అభినందనీయమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు ఎన్నికల సమయంలోఇచ్చిన హామీలను అమలు చేయాలని లేని పక్షంలో తెలంగాణ జాగృతి ముందుండి పేద ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు

తెలంగాణ జాగృతిలో చేరిన జంగిలి శ్రీనివాస్ కురుమ మాట్లాడుతూ

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మేక లలిత యాదవ్ సూచనలతో తెలంగాణ జాగృతిని బలోపేతం చేస్తూ స్థానిక సమస్యలపై ముందుండి పోరాడుతామని అన్నారు గొరిగే నరసింహ కురుమ ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతిలో

చేరిన వారిలో మంగళంపల్లి తిరుపతి రుద్రవెల్లి బబ్లు చారి, ఆకవరం బాలు ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు

## ది స్ట్రైక్ ఫుడ్ అండ్ ఫిట్నెస్ ను ప్రారంభించిన. ఎంపీ ఈటెల..

**ఫిట్నెస్ ప్రారంభించిన యజమానీ నీ అభినందించిన ఈటల..**

**పాల్గొన్న గుండ్ల పోచంపల్లి బిజెపి నేతలు..**
**మేడ్చల్ జిల్లా ప్రతినిధి (గుండ్ల పోచంపల్లి) నవంబర్ తెలుగు వెలుగు**






నేటి యువత స్వయం ఉపాధి కోసం వ్యాపార సంస్థలు ఏర్పాటు చేయడం అభినందనీయమని. వ్యాపార సంస్థలు వినియోగదారుల మన్ననలు పొందుతేనే వ్యాపారం అభివృద్ధి చెందుతుందని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ పేర్కొన్నారు

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో ది స్ట్రైక్ ఫుడ్ అండ్ ఫిట్నెస్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించిన మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. దేహదారుడ్యాం పెంపొందించేందుకు ఫిట్నెస్ సెంటర్లు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గుండ్లపోచంపల్లి మున్సిపల్ పట్టణ అధ్యక్షులు కావేరి శ్రీధర్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్లు అమరం మోహన్ రెడ్డి, దొడ్ల మల్లికార్జున్ ముదిరాజ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి చింతలపూడి రామారావు, తుంకుంట మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, ఉపాధ్యక్షులు మలిగే శ్రీకాంత్, నాయకులు సుంకు నవీన్, నాగరాజ్, అరుణ్ కుమార్, అశోక్, భానుప్రకాష్, విమలేష్ పాండే, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

## భారతదేశ అంతరిక్ష పరిశోధనలో మరో ఘనత



**న్యూ ఢిల్లీ ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**

భారతదేశ అంతరిక్ష పరిశోధనలో మరో ఘనత నమోదైంది. ఇస్రో తన అత్యంత బరువైన ఉపగ్రహం CMS-03 ను స్వదేశం నుంచే విజయవంతంగా ప్రయోగించింది. శ్రీహరికోటలో LVM3-M 5 రాకెట్ నిప్పులు చీమ్మత్తు నింగిలోకి దూసుకెళ్లింది. 4,410 కిలోల బరువున్న ఈ ఉపగ్రహాన్ని జీసింక్రోనస్ ట్రాన్స్ఫర్ ఆర్బిట్ (GTO) లోకి ప్రయోగించనున్నారు. 43.5 మీటర్ల పొడవు “బాహుబలి” అని పిలిచే ఈ రాకెట్ ని పూర్తిగా అసెంబుల్ చేసి ఉపగ్రహంతో పాటు శ్రీహరికోటలోని రెండవ లాంచ్ ప్యాడ్కు తరలించారు...

# జవహర్ నగర్ లో కాంగ్రెస్ కు భారీ షాక్.

**- మాజీ కార్పొరేటర్ పల్లపు రవి బిఆర్ఎస్ పార్టీలో చేరిక**
**- పార్టీ కండువా వేసి బీఆర్ఎస్లోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే మల్లారెడ్డి..**
**- కాంగ్రెస్ పార్టీ ఖాళీ కావడం ఖాయం. ఎమ్మెల్యే మల్లారెడ్డి**

**జవహర్ నగర్ ప్రతినిధి కాప్రా నవంబర్ 2 తెలుగు వెలుగు**



మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన జవహర్ నగర్ మున్సిపాలిటీ కార్పొరేషన్ ఆరవ డివిజన్ కార్పొరేటర్ పల్లపు రవి. తన అనుచరులు 300 మందితో కలిసి ఎమ్మెల్యే మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ కండువా వేసి బిఆర్ఎస్లోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే మల్లారెడ్డి ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు భాషలోని కొండలు ముదిరాజ్ మాట్లాడుతూ. సమర్థవంతమైన నాయకత్వంలో జవహర్ నగర్ అభివృద్ధి మరింత వేగంగా కొనసాగుతుందని కాంగ్రెస్ నాయకులు పల్లపు రవి కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి టిఆర్ఎస్ పార్టీలో చేరడం పార్టీకి బలం చేకూరిందని అధ్యక్షులు కొండలు ముదిరాజ్ పేర్కొన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఆలూరు సంగీత రాజశేఖర్ ప్రధాన కార్యదర్శి రెడ్డి శెట్టి మహేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దులు యాదవ్ జిట్ట శ్రీనివాసరెడ్డి వెంకటేష్ గౌడ్ సాయికుమార్ ప్రకాష్ రంగుల సతీష్ మహేందర్ బండి నవీన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తెలుగు రాష్ట్రాల్లో పిడుగులతో కూడిన వర్షాలు..

**తెలుగు రాష్ట్రాల ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**



ఆంధ్రప్రదేశ్ , తెలంగాణలోని పలు జిల్లాల్లో సోమవారం భారీ వర్షాలు పడే ఛాన్స్ ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ మేరకు తెలంగాణ లోని కొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. అటు ఏపీలోని కర్నూలు, తిరుపతి, చిత్తూరు జిల్లాల్లో పలు చోట్ల పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే ఛాన్స్ ఉందని ఏపీఎస్డిఎంఎ వెల్లడించింది. మిగతా జిల్లాల్లోనూ చెదురుమదురు వానలు పడతాయని తెలిపింది....

## కాపు వనభోజనంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకుడు శంభీపూర్ కృష్ణ

**- సమాజ ఐక్యతకు వేదికగా కార్తీక మాస వనభోజన కార్యక్రమం**




**బాచుపల్లి, నవంబర్ 2 తెలుగు వెలుగు:**

కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాసాని ఫామ్ హౌస్ కార్యాలయంలో కౌసల్య కాలనీ కాపు సంఘం ఆధ్వర్యంలో వనభోజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శంభీపూర్ కృష్ణ ముఖ్య అతిథిగా హాజరై, సమాజ ఐక్యతకు, సాంప్రదాయ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ ఇలాంటి వనభోజనాలు సామాజిక బంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శంభీపూర్ కృష్ణ కి జ్ఞాపిక (మూమెంటో)ను అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మాదాస్ వెంకటేష్, పాక్స్ డైరెక్టర్ జీతయ్య, కౌసల్య కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక నాయకులు, కాపు సంఘ సభ్యులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని వనభోజనాన్ని విజయవంతం చేశారు.

## కేటీఆర్, హరీష్ లు ఆడుతున్న డ్రామాలో బలి పశువు .కె కె సర్వే.అని ఎమ్మెల్సీ బల్మూరి

**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**




కేటీఆర్, హరీష్ రావు ఆడుతున్న డ్రామాలో బలి పశువు కాబోతున్న కె కె సర్వే.అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో సోషల్ మీడియాలో ఫేక్ సర్వే రిపోర్ట్స్ ను ప్రచారం చేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ మీద రిటర్నింగ్ అధికారిని కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుండి ఎన్నికలు పూర్తి అయ్యేవరకు ఎలాంటి సర్వే రిపోర్ట్స్ బయట పెట్టరాదు అని %జజుజ% నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ బీఆర్ఎస్ పార్టీ వాటిని ఉల్లంఘిస్తోంది ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ పేర్కొన్నారు

## యువత తమ శక్తిని తెలుసుకుంటే ప్రపంచాన్నే మార్చగలరు :

ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

**సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా “3కె రన్”లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువకులు**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 తెలుగు వెలుగు**



స్వామి వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో “ఉక్కు మనిషి” సర్దార్ వల్లభభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ సర్కిల్ మున్సిపల్ కార్యాలయం సమీపంలో “3కె రన్”ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ప్రారంభించగా, పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ %-% “యువత తమలోని శక్తిని తెలుసుకొని సమాజ హితం కోసం కృషి చేస్తే ప్రపంచాన్నే మార్చగలరు అన్నారు. మద్యం, డ్రగ్స్ వంటి దుష్ప్రవర్తనల నుండి దూరంగా ఉండి ఉజ్వల భవిష్యత్తు కోసం కష్టపడాలి అని చెప్పారు. పిల్లల నడవడికపై తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలి” అని సూచించారు. అనంతరం “3కె రన్”లో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు, యువకులకు ప్రశంసా పత్రాలను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జీడిమెట్ల సీఐ మల్లేశం, సాయి సిద్ధార్థ హాస్పిటల్ ఎండీ డా. కిరణ్ గ్రంధి, ప్రముఖ వ్యాపారవేత్త మోహన్ రావు, యూత్ అసోసియేషన్ అధ్యక్షులు జల్దా లక్ష్మీనాధ్, సభ్యులు శ్రీకాంత్, మధుబాబు, తిమ్మయ్య, నవీన్, విజయ్, సత్యనారాయణ, శ్రీనివాస్, సందీప్, అల్లావుద్దీన్, సంతోష్ బాబు, ఆనంద్, రమ్మీ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవం

**భక్తి, ఆరాధనల సమ్మేళనంగా సాగిన వేడుకల్లో పాల్గొన్న భరత్ సింహ రెడ్డి**

**జీడిమెట్ల, నవంబర్ 2 తెలుగు వెలుగు**



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని బీరప్ప నగర్లో భక్తి జ్వాలల నడుమ శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజా మహోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. భక్తుల హారతలతో, వేద మంత్రోచ్చారణల మధ్య స్వామి వారి ఆరాధన భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ మహోత్సవ కార్యక్రమంలో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి పాల్గొని స్వామివారి దివ్య దర్శనం చేసుకున్నారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి అయ్యప్ప భక్తులతో మాట్లాడుతూ ం “అయ్యప్ప స్వామి భక్తి ద్వారా సమాజంలో శాంతి, ఐక్యత, ధర్మం విస్తరించాలి” అని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని కృష్ణా రెడ్డి స్వామి ఆధ్వర్యంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. భజన బృందాల గానం, దీపాలంకరణ, హారతలతో ఆ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో మార్మోగిపోయింది.

## మూసాపేట్ మెజెస్టిక్ గార్డెన్స్ లో మున్నూరు కాపు,కాపుల ఆత్మీయ సమ్మేళనం..



సమావేశంలో పాల్గొన్న పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్,కాంగ్రెస్ నేతలు శ్యామ్ మోహన్, ఈరవత్రి అనిల్, వినయ్ , ఆకుల లలిత, కేకే మహేందర్ రెడ్డి, గాలి అనిల్ కుమార్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి,సత్తు మల్లేష్ ,ఇతర ముఖ్య నేతలు..జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఏకగ్రీవంగా మద్దతు తెలిపిన మున్నూరు కాపు, కాపులు..నవీన్ యాదవ్ గెలుపు కోసం మున్నూరు కాపు,కాపులు ఐక్యం..

# జాగృతి కవితకు జై కొడుతున్న జనం..

**- కవిత ఆధ్వర్యంలో భారీగా బీసీ నాయకుల చేరికలు..**
**- కవిత పోరాటానికి మేము సైతం అంటూ మద్దతు...**









**హైదరాబాద్ ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**
జాగృతి అధినేత కల్వకుంట్ల కవిత ప్రజా క్షేత్రంలో చేస్తున్న పోరాటానికి, జనం బాటకు రాష్ట్రవ్యాప్తంగా జనమంతా జై కొడుతున్నారు. ఆమెకు పెద్ద ఎత్తున మద్దతు పలుకుతున్న యువత. పెద్దలైనా పేదలైన కవితకే మా మద్దతు అంటూ రాష్ట్రవ్యాప్తంగా కవిత చేస్తున్న జనంబాటకు నీరాజనులు పలుకుతున్నారు.,
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు, బీసీల సమస్యల పై నిరంతరం పోరాటం చేస్తున్నజాగృతి అధినేత కల్వకుంట్ల కవిత కి రాష్ట్రంలోని బీసీ నాయకుల నుంచి భారీగా మద్దతు లభిస్తోంది. ఆమె పోరాటంలో మేము సైతం అంటూ పెద్ద ఎత్తున బీసీ నాయకులు జాగృతి లో చేరుతున్నారు. తాజాగా తెలంగాణ కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షుడు గొరిగే నరసింహ, గొరిగే రాధిక, మేడే సరిత , మేడే బాపురాజు,వీరమల్ల శారద, శివ పటేల్ సహా పెద్ద సంఖ్యలో బీసీలు జాగృతి అధినేత కవిత ఆధ్వర్యంలో జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువాలు కప్పి ఆహ్వానం పలికారు కవిత చెంగిచర్ల ప్రాంతానికి చెందిన పలువురు నాయకులు కూడా జాగృతి లో చేరారు. కవిత పోరాటానికి మద్దతుగా ఉంటామని ప్రకటించారు. అటు తెలంగాణ జాగృతి యూత్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మేడ్చల్, మియాపూర్, రంగారెడ్డి జిల్లాకు చెందిన పలువురు యువకులు , తెలంగాణ జాగృతి స్టూడెంట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈసీఐఎల్, మూసారాంబాగ్, మేడ్చల్ కు చెందిన విద్యార్థులు జాగృతి అధినేత కవిత సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.. ఈ కార్యక్రమంలో జాగృతి ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



**తెలుగు వెలుగు ధర్మసాగర్మండలం మండలం**
ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోని రేగుల వాగు లో ఈ రోజు అనగా తేదీ 02 . 11 .2025 ఉదయం గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా వరదల్లో కొట్టుకొని వచ్చి ఉండవచ్చని స్థానికులు అనుమానిస్తున్నారు మృతుడు చామన ఛాయతో ఉండి, నీలి రంగు జీన్స్ ప్యాంట్,
ఆకుపచ్చరంగు ఫుల్‌షర్ట్, మెడలో రుద్రాక్ష మాల, కుడి చేతికి స్టీల్ కడియం ధరించి ఉన్నాడు.మృతుడు వయసు అందదా 25 నుంచి 30 స%శీ% వవత్సరాలు ఉంటాయి. ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని విచారణ ప్రారంభించారు
ప్రస్తుతం ఇట్టి శవము వరంగల్ ఎంజిఎం మార్చిలో భద్రపరచ నైనది
ఇట్టి శవము యొక్క తాలూకా బంధువులు ఎవరైనా ఉంటే నేరుగా ధర్మసాగర్ పోలీసు వారిని సంప్రదించగలరు
ధర్మసాగర్ పిఎస్ :8712685010
ధర్మసాగర్ ఎస్ఐ :8712552341
ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్:8712685127

# కోటి దీపోత్సవానికి ఆహ్వానం అందుకున్న బీజేపీ నాయకుడు రావుల శేషగిరి

**- ప్రగతి నగర్‌లో ఎస్‌వీసీ నిర్మాణ సంస్థ అధినేత ఆలేటి శ్రీనివాసరావు మర్యాదపూర్వక ఆహ్వానం**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 తెలుగు వెలుగు**
ప్రగతి నగర్‌లోని ఎస్‌వీసీ నిర్మాణ సంస్థ అధినేత ఆలేటి శ్రీనివాసరావు నిర్వహించబోయే కోటి దీపోత్సవం కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వాన పత్రికను ఆదివారం భారతీయ జనతా పార్టీ నాయకుడు, గాజులరామారం విభాగం కార్పొరేటర్ రావుల శేషగిరి కి అందజేశారు. ఈ సందర్భంగా ఆలేటి శ్రీనివాసరావు మాట్లాడుతూ, కోటి దీపోత్సవం హిందూ సంప్రదాయ ఆధ్యాత్మిక విలువలకు ప్రతీకగా, సమాజంలో సానుకూలతను పెంపొందించే పవిత్ర కార్యక్రమమని తెలిపారు. సమాజంలోని ప్రతి వర్గానికి చెందిన ప్రజలు ఇందులో పాల్గొని భక్తిశ్రద్ధలతో దీపాలంకరణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రావుల శేషగిరి మాట్లాడుతూ, కోటి దీపోత్సవం వంటి పుణ్యకార్యక్రమాలు సమాజంలో ఆధ్యాత్మిక ఐక్యతను పెంపొందించడమే కాకుండా, యువతలో సాంస్కృతిక చైతన్యాన్ని నింపుతాయని అభినందించారు. ఈ కార్యక్రమం విజయవంతంగా జరిగి ప్రజలందరికీ శాంతి, ఐక్యత చేకూరాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, ప్రాంతీయ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో అభివృద్ధి పథంలో అడుగులు 47 లక్షలతో సిసి రోడ్డు పనుల పరిశీలన

**- ప్రజల విన్నపం మేరకు నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు రోడ్డు పనులు**
**- కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ పరిశీలన ు బస్తీవాసుల సత్కారం**
**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజాపాలనలో అభివృద్ధి సాఫల్యం ు శ్రీశైలం గౌడ్ వ్యాఖ్యలు**
**- ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు కృషితో నియోజకవర్గం పురోగమిస్తోందని గుర్తుచేసిన మాజీ ఎమ్మెల్యే**



**కుత్బుల్లాపూర్, నవంబర్ 2 తెలుగు వెలుగు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారం బేగరా బస్తీలో ప్రజల విన్నపం మేరకు నల్లపోచమ్మ గుడి నుండి మహంకాళి గుడి వరకు రూ.47 లక్షలతో మంజూరైన నూతన సిసి రోడ్డు పనులను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు స్థానిక బేగరా బస్తీ వాసులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు. రోడ్డు పనుల పురోగతిని పరిశీలించిన అనంతరం, బస్తీవాసులు కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

**ప్రజాపాలన ఫలితాలు ప్రజలకు చేరాలి**
ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ "తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలన బలపడుతోంది అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాల లబ్ధి ప్రతి కుటుంబానికి చేరేలా ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. అలాగే, ఇంచార్జ్ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కృషితో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణనీయమైన అభివృద్ధి దిశగా పయనిస్తోందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రసేనా రెడ్డి, ఇంద్రసేనా గుప్తా, ఆర్. బాలరాజ్, యాంసాగర్, విద్యాసాగర్, లచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, సురేష్, వెంకట్ స్వామి, జి.వి. రమేష్, శ్రీకాంత్ రెడ్డి, నవీన్ గౌడ్, మురళి గౌడ్, దర్శన్ రెడ్డి, రఘు సాగర్, రఘు గౌడ్ గార్లతో పాటు స్థానిక బస్తీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాలనీ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తా.. ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా ప్రతినిధి నవంబర్ 2తెలుగు వెలుగు**
ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని కాలనీ ల అభివృద్ధి కి అన్ని విధాలా కృషి చేస్తా అని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రా డివిజన్ పరిధిలోని కాప్రా చెరువు అలుగు ( కాప్రా చెరువు అలగు టూ ఎల్లారెడ్డి గూడ ) సీసీ రోడ్ అలాగే శ్రీ సాయి శివ నగర్ ( ఆర్టీసీ కాలనీ) కాప్రా ప్రారంభానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై ప్రారంభించారు. ఈ సందర్భగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. డ్రైనేజీ వ్యవస్థ మరియు సీసీ రోడ్డు నిర్మాణానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో BRS పార్టీ నాయకులు బైరీ నవీన్ గౌడ్ పలు కాలనీ అధ్యక్షులు , కాలనీ వాసులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నవీన్ యాదవ్ ను గెలిపించాలని వాకర్స్ ను కోరిన పిసిసి చీఫ్.. మంత్రి పొన్నం..



**- కృష్ణ కాంత్ పార్కు విచ్చేసిన పిసిసి చీఫ్ మంత్రి పొన్నంకు అనూహ్య మద్దతు.**
**-స్థానికుడు విద్యావంతుడు నిత్యం ప్రజా సేవకుడు నవీన్ కు మద్దతు పలకండి..**

**-కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపిస్తేనే జూబ్లీహిల్స్ అభివృద్ధి సాధ్యం..**
**-పిసిసి చీఫ్. మంత్రి పొన్నం..**

**హైదరాబాద్ ప్రతినిధి (జూబ్లీహిల్స్) నవంబర్ 2 తెలుగు వెలుగు**
ఆదివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం కృష్ణకాంత్ పార్క్ లో రాష్ట్ర పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలిసి మార్నింగ్ చేశారు..
ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ ను కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరిన పిసిసి చీఫ్ మంత్రి పొన్నం. జూబ్లీహిల్స్ అభివృద్ధి అధికార కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని వారు వాకర్సును కోరారు. నవీన్ యాదవ్ స్థానికుడని విద్యావంతుడు నిత్యం ప్రజల మధ్యన ఉండే వ్యక్తి అని. మీ సమస్యలకు అండగా ఉండే వ్యక్తి నవీన్ యాదవ్ ను గెలిపించాలని వారు మార్నింగ్ వాకర్స్ ను కోరారు. పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్,మంత్రి పొన్నం ప్రభాకర్, లు ఆదివారం కృష్ణ కాంత్ పార్కు సందర్శించడంతో సెలవుదినం కావడంతో పార్కులో వేలాదిమంది మార్నింగ్ వాకర్స్, పిసిసి చీఫ్ పొన్నం లకు ఘన స్వాగతం పలికారు.. ఈ సందర్భంగా మార్నింగ్ వాకర్స్ తో వారు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు యోగక్షేమాలను పీసీసీ చీఫ్ పొన్నం ప్రభాకర్లు అడిగి తెలుసుకున్నారు కృష్ణకాంత్ పార్క్ చుట్టూ ఉన్న మొక్కలను అక్కడ పార్కు పరిసర ప్రాంతాలను పరిశీలించారు.. మార్నింగ్ వాక్కు వచ్చిన పిసిసి చీఫ్ మంత్రి పొన్నంకుయ స్పందన లభించింది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మార్నింగ్ వాకర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# సామాజిక సేవకుడు రెడ్డి శ్రీనివాసరావురావు కు మాస్ట్రోగ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం..



**- ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న శ్రీనివాస్ కు మలేషియా దేశం డాక్టరేట్ ప్రధానం చేయడం. అభినందనీయం.**
**- యూనివర్సిటీ వైస్ ఛాన్సర్ జయంతి..**



**- ఎల్బీనగర్లో అట్టహాసంగా. యూనివర్సిటీ డాక్టరేట్ ప్రధానం..**




**ఎల్బీనగర్ ప్రతినిధి (రంగారెడ్డి జిల్లా) నవంబర్ 2 తెలుగు వెలుగు**
సామాజిక సేవా విశేషమైన కృషి చేస్తున్న రెడ్డి శ్రీనివాస్ రావు కు మలేసియాకు చెందిన మాస్ట్రో గ్లోబల్ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం ఎల్బీనగర్లోని ఓ ప్రైవేట్ హోటల్లో జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ వైఎస్ ఛాన్సలర్ జయంతి ప్రసాద బాబు చేతులు మీదుగా శ్రీనివాసరావు డాక్టరేట్ అందుకున్నారు. ఖమ్మం జిల్లాలోని మారుమూల గ్రామంలో మధ్యతరగతి వ్యవసాయ కుటుంబంలో పుట్టిన శ్రీనివాస్ రావు ఉన్నత చదువుల కోసం హైదరాబాద్ వచ్చి తొలిదశలో విద్యార్థి ఉద్యమాల్లో కీలకపాత్ర పోషించారు. అనంతరం సామాజిక సేవా కార్యక్రమాల వైపు మొగ్గు చూపి రాష్ట్ర వ్యాప్తంగా తనదైన పాత్ర పోషించారు. ప్రపంచవ్యాప్తంగా సేవలందిస్తున్న లయన్స్ క్లబ్లో చేరి పెద్ద ఎత్తున వైద్య శిబిరాలు, ఇతర సహాయ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలిండియా హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ లో చేరి 15 ఏళ్ల పాటు హైదరాబాద్ జంట నగరాల అధ్యక్షులుగా ఉండి, బడుగుల హక్కుల కోసం పోరాడారు. ఆయన చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తుగా ఇప్పుడు మాస్ట్రో యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసింది. శనివారం జరిగిన కార్యక్రమంలో యూనివర్సిటీ ఛాన్సలర్ డాక్టర్ కవిత , డాక్టర్ ఏవీ ఆచార్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మరో రెండు రోజులు వర్షాలు..



**తెలంగాణ ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**
తెలంగాణ రాష్ట్రంలో మరో రెండు రోజుల పాటు తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈ మేరకు సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు అక్కడక్కడ పడే ఛాన్స్ ఉందని తెలిపింది. ఈ మేరకు వడ్లు ఆరబోసిన రైతులు, పంటలు కోసిన రైతులు అప్రమత్తంగా ఉండాలని వాతావరణ నిపుణులు సూచిస్తున్నారు....


తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
సోమవారం నవంబర్ 03 2025

# జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్. ఎన్నిక

**– టీజేటీఎఫ్ రాష్ట్ర కమిటీని ప్రకటించిన జాగృతి అధినేత కవిత**



**తెలంగాణ ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**
తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ విద్యారంగ వికాసానికి, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. ఆదివారం తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ (టీజేటీఎఫ్) రాష్ట్ర కమిటీని ఆమె నియమించారు తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మోరం వీరభద్రరావు, జాడి శ్రీనివాస్ నియమితులయ్యారు.. తెలంగాణ జాగృతి టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ




**అధ్యక్షులు – మోరం వీరభద్రరావు**
**ఉపాధ్యక్షులు – బుర్ర రమేష్ గౌడ్**
**ప్రధాన కార్యదర్శి – జాడి శ్రీనివాస్**
**కోశాధికారి – ఘనపురం దేవేందర్ లు ఎన్నికయ్యారు**

# పెద్దోళ్ళను కాపాడి, పేదోళ్ళ ఇళ్లను కూల్చడం సరికాదు


**– పట్లోళ్ల కార్తీక్ రెడ్డి...**
**నిరసన తెలిపిన ఎమ్మెల్యేలు సబితారెడ్డి,సుధీర్ రెడ్డి,మర్రి రాజశేఖర్ రెడ్డి బిఎల్ఆర్,ఎమ్మెల్సీ నవీన్ రంగారెడ్డి జిల్లా**





**(నర్సింగ్)ప్రతినిధి నవంబర్ 2 తెలుగు వెలుగు**
నార్సింగి ప్రాంతంలో మూసీ బఫర్ జోన్లో కడుతున్న శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ వద్ద నిరసన తెలిపిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి, ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, నాయకులు పట్లోళ్ల కార్తీక్ రెడ్డి, పైలెట్ రోహిత్ రెడ్డి హైడ్రా రూల్స్ పేద వాళ్లకు ఒకలాగా, పెద్దోలకు ఒకలాగా వర్తిస్తాయా నార్సింగి ప్రాంతంలో మూసీ బఫర్ జోన్లో శ్రీ ఆదిత్య కన్స్ట్రక్షన్ వాళ్లు అక్రమ నిర్మాణాలు నిర్వహిస్తున్నారు నార్సింగి నుండి అత్తాపూర్ వరకు మూసీ బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు ఇవన్నీ ప్రభుత్వానికి కనిపించడం లేదా? కేవలం పేదవాళ్ళ స్థలాలను మాత్రమే కూల్చేస్తున్నారు పెద్దోళ్ళను కాపాడి, పేదోళ్ళ ఇళ్లను కూల్చడం సరికాదు – పట్లోళ్ల కార్తీక్ రెడ్డి...

# వాట్సాప్ మెసేజ్‌తో కుప్పకూలిన వ్యక్తి.. -రూ.22 కోట్ల ట్యాక్స్ నోటీసు!




**న్యూఢిల్లీ, నవంబర్ 2:తెలుగు వెలుగు**
నేటి కాలంలో వాట్సాప్ మన జీవితంలో అంతర్భాగమైపోయింది. స్నేహితులు, బంధువులు, సహచరులతో రోజు వందలాది మెసేజ్‌లు పంపించుకోవడం సహజమే. కానీ ఒక వ్యక్తికి మాత్రం ఆ వాట్సాప్ చాట్‌నే జీవితం మీద దెబ్బతీసింది. ఏకంగా రూ. 22 కోట్లకు సంబంధించిన ఇన్‌కమ్ ట్యాక్స్ నోటీసులు అందడంతో షాక్ అయ్యాడు. కారణం %–% అతని పేరుతో ఉన్న ఒక వాట్సాప్ చాట్!
ఢిల్లీకి చెందిన ఆ వ్యక్తి పేరు ఒక రియల్ ఎస్టేట్ కంపెనీపై ఐటీ దాడుల్లో బయటపడిన మొబైల్ డేటాలో కనిపించింది. అందులో పెట్టుబడులు, వడ్డీలు, 'రిటర్న్స్ స్కీమ్'కు సంబంధించిన వివరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఆ చాట్ ఆధారంగా సదరు వ్యక్తి రూ. 22 కోట్లు పెట్టుబడి పెట్టారని భావించిన ఇన్‌కమ్ ట్యాక్స్ శాఖ ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 153%జ%, 69 కింద నోటీసులు జారీ చేసింది.
అయితే ఆ వ్యక్తి ఈ ఆరోపణలను ఖండిస్తూ ం "వాట్సాప్ చాట్ నా ఫోన్ నుంచి కాదు, ఇతరుల నుంచి తీసుకున్న డేటా మాత్రమే. ఇది ఎలాంటి చట్టపరమైన సాక్ష్యం కాదు" అని వాదించాడు. కేసు చివరకు ఢిల్లీ ఇన్‌కమ్ ట్యాక్స్ అప్పీలేట్ ట్రిబ్యునల్ వద్దకు వెళ్లింది.
దర్యాప్తులో ట్రిబ్యునల్ కీలక వ్యాఖ్యలు చేసింది. "డిజిటల్ డేటా లేదా వాట్సాప్ చాట్‌లు మాత్రమే సాక్ష్యాలు కావు. వాటికి మద్దతుగా ఒప్పందాలు, పత్రాలు ఉండాలి" అని స్పష్టం చేసింది. ఎన్వలప్‌లలో ఉన్న పేర్లు స్పష్టంగా లేకపోవడంతో కేసును కొట్టివేసింది.
దీంతో ఆ వ్యక్తి ఊపిరిపీల్చుకున్నాడు. అయితే ఈ ఘటన ఒక హెచ్చరికగా మారింది ం "వాట్సాప్‌లో ఏమి రాస్తున్నామో జాగ్రత్త.. అవి కోర్టులోనూ సమస్యలు తెచ్చిపెట్టవచ్చు!"

# బహిరంగ ప్రదేశాల్లో మద్యంపై నిషేధాజ్ఞలు కొనసాగింపు....

**– అనుమతి లేని డ్రోన్,డిజె సౌండ్స్ పై చర్యలు**
**– రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు**
**– పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**




**తెలుగు వెలుగు ప్రతినిధి గోదావరిఖని నవంబర్ 02:**
సాధారణ పౌరులు ప్రధానంగా మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని రామగుండం కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం పై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నామని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మద్యం ప్రియులు పాల్పడుతున్న ఆగడాలపై పలు ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నామని తెలపడం జరిగింది. మద్యం సేవించి వీధుల్లో రోడ్లపైన అసభ్య పదజాలంతో మాట్లాడటం, అన్ని వర్గాల ప్రజలకు ఇబ్బందిగా పరిణమి%శీ%చి%శీ%దని, మద్యం ప్రియులు ఆగడాలకు కళ్లెం వేయడంలో పాటు ప్రజల భద్రత రక్షణ కోసం నిషేధాజ్ఞలు నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అలాగే రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలో మంచిర్యాల, పెద్దపల్లి జోన్ లలో డీజే సౌండ్ ల వినియోగంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలు పొడగించమని అని సిపి తెలిపారు. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశామని అన్నారు. చిన్నపిల్లలు వృద్ధులు రోగులు, విద్యార్థుల విద్యాభ్యాసానికి భంగం కలగకుండా, శబ్ద కాలుష్యం నుంచి కాపాడేందుకు భారీ సౌండ్ లతో కూడిన డిజె సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించారు. వివిధ కార్యక్రమాల సందర్భంగా ప్రజల సమీకరణ, ప్రదర్శనల కోసం డీజే సౌండ్ల వినియోగిస్తున్నారని అయితే వివిధ కార్యక్రమాల నిర్వహణకు మైక్ సెట్ వినియోగం తప్పనిసరి అని అనిపిస్తే సంబంధిత డివిజన్ ఏసిపి ల అనుమతి పొందాలని సూచించారు. ఏయే ప్రాంతాల్లో ఏ మేరకు ఏ స్థాయిలో మైక్ సెట్ లో వినియోగించాలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ నెల 1 ఉదయం 6:00 నుండి డిసెంబర్ 1వ తేదీ ఉదయం 6 గంటల వరకు ఆమలులో వుంటుందని రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా ఒక ప్రకటనలో తెలిపారు. రామగుండం కమిషనరేట్ పరిధిలో ఎలాంటి ధర్నాలు, ర్యాలీలు, రాస్తారోకోలు, సభలు, సమావేశాలు నిర్వహించకూడదు. పైన పేర్కొన్న కార్యక్రమాల నిర్వహణకు ముందుగా పోలీస్ అధికారుల అనుమతి తీసుకోవాలి, బంద్ ల పేరిట వివిధ కారణాలను చూపుతూ బలవంతంగా వివిధ సంస్థలు, కార్యాలయాలను మూసి వేయాలని ఒత్తిడి, బెదిరింపులకు గురిచేసే వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామనీ, శాంతిభద్రతల పరిరక్షణ నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని పోలీస్ కమిషనర్ సూచించారు.

# భక్తజనం.. భీమేశ్వర సన్నిధానం



**– కోడె మొక్కుల చెల్లింపు**
**– కార్తీక దీపాలను వెలిగించిన భక్తులు**





**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ దేవాలయమైన భీమేశ్వర ఆలయంలో భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సెలవు దినం కావడంతో భక్తుల రద్దీ అధికంగా ఉంది. భీమేశ్వరాలయంలో కోడె మొక్కులు ఆర్జిత సేవలైన కళ్యాణం, సత్యనారాయణ వ్రతం, కుంకుమ పూజలు తదితర పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొని స్వామి సేవలో తరించారు. రాజన్న ఆలయంలో స్వామివారి లఘు దర్శనం కల్పించడం ఒకే క్యూ లైన్ ఏర్పాటు చేయడంతో భక్తులు ఒకింత అసహనానికి గురయ్యారు. కార్తీక మాసం కావడంతో రాజన్న ఆలయంతో పాటు భీమేశ్వరాలయంలో భక్తులు కార్తీకదీపాలను వెలిగించారు. భక్తుల రద్దీని బట్టి ఇంచార్జ్ ఆలయ ఈవో రాజేష్ ఏర్పాట్లను పరిశీలిస్తూ భక్తులకు త్వరితగతిన దర్శనమయ్యే విధంగా చూశారు.

# వనస్థలిపురంలో ప్రకృతి ఆరోగ్య మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్





**తెలుగు వెలుగు ప్రతినిధి వనస్థలిపురం నవంబర్ 2**
ఈరోజుల్లో ప్రజలు ప్రకృతితో మమేకమై జీవించడానికి ఇష్టపడుతున్నారు. ఓల్డ్ ఈస్ గోల్డ్ అనే భావన వస్తుంది. మనిషి శారీరక శ్రమ కోరుకోవడం లేదు.. షార్ట్ కట్ కోసం వెతుకుతున్నారు కానీ పెరుగుట విరుగుట కొరకే అన్నట్టు.. ఇవన్నీ ఏదో ఒక రోజు పోయి. పండించే పంట, తినే ఆహారం విషయంలో మళ్ళీ పాత పద్ధతులు వస్తాయని నమ్ముతున్న.ప్రకృతి వ్యవసాయం కి ఈనాడు అంత పెద్ద ఆదరణ లభించక పోవచ్చు.. కానీ భవిష్యత్తులో ఖచ్చితంగా వస్తుంది. కెమికల్ వ్యవసాయం తగ్గించండి, శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి అని మన ప్రధాని నరేంద్ర మోదీ గారు పిలుపు ఇచ్చారు. నార్త్ ఇండియాలో ఎక్కువ రాగి జావ, మక్క, జొన్న గటక పెడుతున్నారు.
మనిషి మానవ సంబంధాల కోసం వెతుక్కుంటున్నాడు. కాన్సర్ వల్ల ఎక్కువ మంది చనిపోతున్నారు. దీనికి ప్రధాన కారణం రసాయన ఎరువులు, కాలుష్యం. ఇలాంటి సెమినార్లు పెట్టీ ఇంకా చైతన్యవంతం చేయండి పట్టు వదల వద్దు. భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు చాలా గొప్పవి. మన ఆహారపు అలవాట్లు చాలా మంచిది. వీటిని ప్రపంచ ఆచరించే రోజు వస్తుంది. మనకు మళ్ళీ విశ్వగురు స్థానం దక్కుతుంది మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్

# రాజన్న ఆలయ పరిసరాల్లో అన్నదానం




**– దాతల సహకారంతో 1654 రోజులుగా ఏర్పాటు**






**తెలుగు వెలుగు ప్రతినిధి వేములవాడ**
మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1654 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాజన్న ఆలయ పరిసరాలైన శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న, భీమేశ్వర ఆలయాల వద్ద పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒక్కపూట పేదలకు భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 9246939388 నంబరుకు సంప్రదించాలని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్ పాల్గొన్నారు.

# ఘనంగా ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలు

**తెలుగు వెలుగు ప్రతినిధి జమ్మికుంట నవంబర్ 2**
హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ అధ్యక్షుడు సలీం పాషా ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణ చౌరస్తాలో, ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు ఎమ్మెల్సీ బల్మూరివెంకట్ అభిమానులు పెద్ద ఎత్తున బాణసంచా పేల్చి జన్మదిన వేడుక సంబరాలు జరిపి స్వీట్ అను పంపిణీ చేశారు. అనంతరం జమ్మికుంట శివాలయంలో మహా అన్నదాత కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ఎమ్మెల్సీ ఆయురారోగ్యాలతో ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరుకున్నారు, ఈ కార్యక్రమంలో, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, వో ల్లాల శ్రీనివాస్



, రమేష్, కృష్ణ మోహన్ సలీం పోతుల శ్రీనివాస్, గడ్డం రమేష్, శ్రీనివాస్, కోరెసదానందం, నరికే సుమన్, రమేష్ వంశి రెడ్డి చింటూ, రాజు లతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# అచ్చియ్యమ్మ విచ్చేసిందహో!

కథానాయకుడు రామ్‌చరణ్.. దర్శకుడు బుచ్చిబాబు సాన కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'పెద్ది'. మైత్రీ మూవీ మేకర్స్, సుకుమార్ రైటింగ్స్ సమర్పణలో వెంకట సతీశ్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయిక. ఆమె ఇందులో అచ్చియ్యమ్మ అనే పాత్రలో కనువిందు చేయనుందని తెలియజేస్తూ చిత్ర బృందం రెండు కొత్త లుక్స్‌ను విడుదల చేసింది. దీంట్లో తనది దేనికీ భయపడని ఫైర్‌బ్రాండ్ లాంటి అమ్మాయి తరహా పాత్రగా ఉంటుందని చిత్ర వర్గాలు తెలిపాయి. క్రీడా నేపథ్య అంశాలతో ముడిపడి ఉన్న ఈ రూరల్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌లో రామ్‌చరణ్ ఓ ఆటకూలీగా కనిపించనున్నట్లు తెలిసింది. ప్రస్తుతం చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమా వచ్చే ఏడాది మార్చి 27న థియేటర్లలోకి రానుంది. ఈ చిత్రానికి సంగీతం: ఏఆర్ రెహమాన్, ఛాయాగ్రహణం: ఆర్.రత్నవేలు.

# వసుదేవసుతం దేవం



మాస్టర్ మహేంద్రన్ హీరోగా వైకుంఠ్ బోను తెరకెక్కించిన చిత్రం 'వసుదేవసుతం'. ధనలక్ష్మి బాదర్ల నిర్మాత. అంబికా వాణి, జాన్ విజయ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్ర టైటిల్ గీతాన్ని హీరో ఆకాశ్ జగన్నాథ్ ఇటీవల విడుదల చేశారు. "వసుదేవసుతం దేవం" అంటూ సాగే ఈ పాటకు మణిశర్మ స్వరాలు సమకూర్చగా.. చైతన్య ప్రసాద్ సాహిత్యమందించారు. పవన్ - శృతిక సముద్రాల ఆలపించారు. ఈ సినిమా ప్రస్తుతం నిర్మాణానంతర పనుల్లో ఉందని.. త్వరలోనే విడుదల తేదీని ప్రకటిస్తామని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ చిత్రానికి జిజ్జు సన్నీ ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

# ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా 'కల్కి'



అద్భుతమైన విజువల్స్‌తో సరికొత్త ప్రపంచాన్ని పరిచయం చేసి విమర్శకుల ప్రశంసలు అందుకున్న 'కల్కి 2898 ఏడీ' సినిమా మరోసారి సత్తా చాటింది. ఈ సినిమా 'దాదా సాహెబ్ ఫాల్కే ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2025'లో ఫిల్మ్ ఆఫ్ ది ఇయర్‌గా నిలిచింది. ముంబయిలో జరిగిన ఈ వేడుకలో 2024కి గానూ సినిమాలతో పాటు వెబ్‌సిరీస్‌ల్లో ప్రతిభ చాటిన వారిని పురస్కారాలు వరించాయి. ప్రేక్షకుల్ని భయంతో పరుగులు పెట్టించిన 'స్త్రీ 2' ఉత్తమ చిత్రంగా అవార్డును దక్కించుకుంది. ఉత్తమ నటీనటులుగా కార్తిక్ ఆర్యన్, కృతి సనన్ నిలిచారు. 'చందు ఛాంపియన్' చిత్రానికి గానూ ఉత్తమ దర్శకుడిగా కబీర్ ఖాన్, ప్రొడ్యూసర్ ఆఫ్ ది ఇయర్‌గా దినేశ్ విజన్ అవార్డులు సొంతం చేసుకున్నారు. క్రిటిక్స్ విభాగంలో ఉత్తమ చిత్రంగా 'లాపతా లేడీస్', ఉత్తమ నటీనటులుగా విక్రాంత్ మాస్సే, నితాన్షీ గోయెల్ పురస్కారాలు గెల్చుకున్నారు. ఆర్టిస్ట్ ఆఫ్ ది ఇయర్‌గా ఏఆర్ రెహమాన్, 'పుష్ప 2'కి గానూ ఉత్తమ సంగీత దర్శకుడిగా దేవిశ్రీ ప్రసాద్ నిలిచారు.





ఎక్స్‌లెన్స్ ఇన్ ఇండియన్ సినిమాగా శిల్పాశెట్టి, అవుట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ ఫిల్మ్ ఇండస్ట్రీగా జీనత్ అమన్, అవుట్‌స్టాండింగ్ కాంట్రిబ్యూషన్ ఇన్ మ్యూజిక్ ఇండస్ట్రీగా ఉషా ఉతుప్ అవార్డులు దక్కించుకున్నారు.

# అవన్నీ అసత్య ప్రచారాలు

## దర్శకుడు ప్రశాంత్ వర్మ



పలు న్యూస్ ఛానళ్లు, సామాజిక మాధ్యమాల వేదికగా తనపై వస్తున్న వార్తలన్నీ నిరాధార, అసత్యమైనవని దర్శకుడు ప్రశాంత్ వర్మ అన్నారు. వ్యక్తిగతంగా తనని లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని ప్రకటన విడుదల చేశారు. 'హను-మాన్' తర్వాత తమకు 'అధీర', 'మహాకాళీ', 'జై హనుమాన్', 'బ్రహ్మరాక్షస' చేస్తానంటూ ప్రశాంత్ వర్మ రూ.10.34 కోట్లు అడ్వాన్స్ తీసుకుని చెయ్యడం లేదని ఛాంబర్‌లో నిరంజన్ రెడ్డి ఫిర్యాదు చేశారంటూ వార్తలు వచ్చాయి. ప్రైమ్ షో ఎంటర్‌టైన్‌మెంట్ ఫిర్యాదు చేసినట్లు సామాజిక మాధ్యమాల వేదికగా జరుగుతున్న ప్రచారం నేపథ్యంలో తాను ఈ విధంగా స్పందించాల్సి వస్తోందని ప్రశాంత్ వర్మ అన్నారు. "ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ ఫిర్యాదు చేసినట్లు మీడియా పోర్టల్స్, సోషల్‌మీడియా వేదికగా ప్రచారమవుతున్న విషయం నా దృష్టికి వచ్చింది. ఈ ప్రచారానికి సంబంధించి కొంత వరకూ స్పష్టత ఇవ్వాలనుకుంటున్నా. ఇలాంటి బాధ్యతారాహిత్యమైన, ధ్రువీకరించుకోని వార్తలను ఖండిస్తున్నా. నాకు, ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్‌కు మధ్య ఉన్న వివాదం ప్రస్తుతం పెండింగ్‌లో ఉంది. అంతేకాదు, తెలుగు ఫిల్మ్ ఛాంబర్, తెలుగు ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ పరిశీలనలో ఉంది. చిత్ర పరిశ్రమకు చెందిన వ్యవస్థల వద్దకు వెళ్లిన తర్వాత పూర్తిగా విచారణ జరిపి, నిర్ణయం తీసుకుంటాయి. అప్పటివరకూ మీడియా దీనిపై వివాదాలు సృష్టించవద్దు. నాపై వచ్చిన ఆరోపణలన్నీ పూర్తిగా నిరాధార, అసత్యమైనవి. మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫాం, సోషల్‌మీడియా ఛానల్స్‌కు నా విజ్ఞప్తి ఒక్కటే. అసంపూర్ణమైన వార్తలను ప్రచురించవద్దు. ఇందుకు సంబంధించిన తదుపరి వివరాలు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ద్వారా మీకు అందుబాటులోకి వస్తాయి" అని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు.

# అనుపమ్ కొత్త చిత్రం ఖరారు



బాలీవుడ్ నటుడు అనుపమ్ ఖేర్ కొత్త సినిమా చిత్రీకరణను ప్రారంభించారు. ఆయన ఈ ప్రాజెక్ట్ కోసం దర్శక నిర్మాత సూరజ్ బర్జాత్యతో కలిసి పనిచేస్తున్నట్లు ఇన్‌స్టా వేదికగా అధికారికంగా ప్రకటించారు. "ఇంకా పేరు ఖరారు చేయని నా 549వ సినిమా దర్శకుడు సూరజ్ బర్జాత్యతో ప్రారంభమైందని పంచుకోవడానికి సంతోషంగా ఉంది. సూరజ్ నా మొదటి చిత్రానికి ఐదవ అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశాడు. సుదీర్ఘకాలం తర్వాత ఆయనతో కలిసి పనిచేయడం సృజనాత్మకతతో కూడిన అద్భుతమైన ప్రయాణంగా భావిస్తున్నాను" అనే క్యాప్షన్‌తో అనుపమ్ ఓ వీడియోను పంచుకున్నారు. ప్రస్తుతం గోప్యంగా ఉంచిన ఈ సినిమా తారాగణం వివరాల్ని చిత్రబృందం త్వరలోనే వెల్లడించనుంది.



# రష్మికకు రెట్టింపు పారితోషికం ఇస్తాం

"అందరికీ కనెక్ట్ అయ్యే ప్రత్యేకత ప్రేమకథలకు ఉంటుంది. ప్రేక్షకులపై గాఢమైన ప్రభావం చూపించే ప్రేమకథల్ని ఎంపిక చేసుకుంటూ సినిమాలు చేస్తున్నాం. 'ది గర్ల్‌ఫ్రెండ్' అలాంటి కథే" అంటున్నారు ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి. ఈ ఇద్దరి నిర్మాణంలో... రష్మిక, దీక్షిత్ శెట్టి జంటగా తెరకెక్కిన చిత్రమే 'ది గర్ల్‌ఫ్రెండ్'. గీతా ఆర్ట్స్ పతాకంపై అల్లు అరవింద్ సమర్పిస్తున్నారు. రాహుల్ రవీంద్రన్ దర్శకుడు. ఈ చిత్రాన్ని ఈ నెల 7న తెలుగు, హిందీ భాషల్లోనూ, ఈ నెల 14న తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో విలేకర్లతో సమావేశంలో ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ 'కళాశాల నేపథ్యంలో సాగే ప్రేమకథ ఇది. రష్మిక ఉన్నారని అందరూ కథానాయిక ప్రాధాన్యమున్న చిత్రం అనుకుంటున్నారు. కథ.. నాయిక కోణంలో సాగుతుందంతే. దీక్షిత్ శెట్టి మంచి నటుడనే తనని కథానాయకుడిగా ఎంపిక చేసుకున్నాం. కథ ప్రేక్షకులపైన బలమైన ప్రభావం చూపిస్తుంది. మాకే కాదు, రష్మికకూ కథ అంతే నచ్చింది. అందుకే ఆమె పారితోషికం కూడా తీసుకోకుండా నటించారు. మేం మాత్రం సినిమా విడుదల తర్వాత ఆమెకు రెట్టింపు పారితోషికం ఇవ్వబోతున్నాం. ముందస్తు విడుదల వేడుకకికానీ, విజయోత్సవానికిగానీ విజయ్ దేవరకొండ ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశాలు ఉన్నాయ'న్నారు. "గీతా ఆర్ట్స్ సంస్థలో కథల ఎంపికకు సంబంధించి సమష్టిగానే నిర్ణయం తీసుకుంటాం. మా అందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చిన కథ ఇద"ని చెప్పారు విద్య.



# క్రికెట్ నేపథ్యంలో కామెడీగా

సుడిగాలి సుధీర్, దివ్యభారతి ప్రధాన పాత్రధారులుగా తెరకెక్కుతున్న చిత్రం... 'జి.ఓ.ఏ.టి' (గోట్). ఎమ్ చంద్రశేఖర్ నిర్మాణంలో రూపొందుతున్న ఈ సినిమా చిత్రీకరణ పూర్తయింది. త్వరలోనే టీజర్‌ని విడుదల చేయనున్నట్టు నిర్మాత శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రికెట్ నేపథ్యంలో... కామెడీ ప్రధానంగా సాగే కథ ఇదని, ప్రస్తుతం తుదిదశ నిర్మాణానంతర కార్యక్రమాలు జరుగుతున్నాయని అందులో పేర్కొన్నారు. మొట్ట రాజేంద్రన్, సర్వదమన్ బెనర్జీ, నితిన్ ప్రసన్న, పృథ్వీ, ఆడుకలం నరైన్, ఆనంద రామరాజు, పమ్మిసాయి, చమ్మక్‌చంద్ర, నవీన్ నేని తదితరులు నటించారు.



# 'స్కూల్ లైఫ్'.. గుర్తుండిపోతుంది

పులివెందుల మహేశ్ హీరోగా నటిస్తూ.. స్వయంగా తెరకెక్కించిన చిత్రం 'స్కూల్ లైఫ్'. గంగా భవాని నిర్మాత. సావిత్రి, షన్ను కథానాయికలు. సుమన్, ఆమని ప్రధాన పాత్రలు పోషించారు. ఈ సినిమా ఈనెల 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలోనే ఇటీవల హైదరాబాద్‌లో ట్రైలర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నటుడు సుమన్ మాట్లాడుతూ.. "ఇది నాకెంతో ప్రత్యేకమైన చిత్రం. నేనిప్పటి వరకు పోషించిన పాత్రల్లో నా మనసుకు చాలా దగ్గరైన పాత్ర దీంట్లోనిదే అనిపించింది. రైతులకు అండగా నిలిచే రైతుగా నా పాత్ర ఉంటుంది. కచ్చితంగా ఈ సినిమా అందరికీ గుర్తుండిపోతుంది" అన్నారు. "ఈ చిత్రానికి కథే హీరో. ఈ సినిమా కోసం నేను ఎన్నో పోగొట్టుకున్నా. క్రౌడ్ ఫండింగ్‌తో నిర్మించిన ఈ సినిమాని అందరూ ఆదరించాలని కోరుకుంటున్నా" అన్నారు హీరో, దర్శకుడు పులివెందుల మహేశ్. ఈ కార్యక్రమంలో షన్ను, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# నాగలోకంలోకి రూహ్‌బాబా

గతేడాది 'భూల్ భులయ్యా' చిత్రంలో రూహ్ బాబాగా ప్రేక్షకుల్ని పరుగులు పెట్టించిన కార్తిక్ ఆర్యన్.. ఇప్పుడు నాగలోకంలోకి అడుగుపెట్టడానికి సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'నాగ్జిల్లా'. ఈ ఫాంటసీ అడ్వెంచర్‌కు మృగ్‌దీప్ సింగ్ లంబా దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ సినిమా షూటింగ్‌ను ప్రారంభించినట్లు తెలుపుతూ సామాజిక మాధ్యమాల వేదికగా ఓ పోస్ట్ పెట్టారు కార్తిక్. "భూల్ భులయ్యా 3' ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా 'నాగ్జిల్లా' చిత్రాన్ని మొదలుపెడుతున్నాం" అనే వ్యాఖ్యను జోడించారు. ఇందులో ఆయన పాము, మనిషిలా రెండు భిన్న కోణాల్లో కనిపించనున్నట్లు తెలుస్తోంది. ధర్మ ప్రొడక్షన్స్, మహావీర్ జైన్ ఫిల్మ్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమా వచ్చే ఏడాది ఆగస్టు 14న ప్రేక్షకుల ముందుకురానుంది.

‹ Editor Gunnala Anil Reddy Adress: Sharelingampally Madalam, Ranga Reddy (Dist) Telengana Cell: 9705043131, 9642844456